ప్రజాశక్తి

మంగళవారం 15 ఏప్రిల్ 2025

8 పేజీలు



విశాఖపట్నం



అనకాపల్లి

ఏడాదిగా ఎదురుచూపు



డిఎల్.పురం సముద్ర తీరానికి చేరిన బోట్లు

- మత్స్యకారులకు నేటికీ పరిహారం ఇవ్వని కూటమి ప్రభుత్వం
- నేటి నుంచి మళ్లీ చేపల వేట నిషేధం
- ఒడ్డుకే పరిమితం కానున్న బోట్లు

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

ఏడాదవుతున్నా సముద్రంలో చేపల వేట నిషేధ కాలపు పరిహారాన్ని మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం ఇవ్వలేదు. గత సంవత్సరపు పరిహారం ఇవ్వకముందే మంగళవారం నుంచి మళ్లీ వేట నిషేధం అమల్లోకి రానుంది. ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 వరకు 61 రోజుల పాటు సముద్రంలో వేటను నిషేధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. మెకనైజ్డ్, మోటార్ బోట్లలో చేపల వేటను నిషేధించిన ప్రభుత్వం ఆ కాలంలో మత్స్యకారుల జీవనోపాధి విషయాన్ని పట్టించుకోవడంలేదు. నిషేధపు రోజుల్లో వేటకు వెళ్లిన వారికి జరిమానా విధించడంతో పాటు డీజిల్, ఇతర సౌకర్యాలను నిలుపుదల చేయనున్నట్లు ప్రకటించింది. చేపల వేట మినహా ఇతర జీవనాధారంలేని మత్స్యకారులకు పరిహారం ఇవ్వకపోతే ఎలా వారి కుటుంబాలు బతుకుతాయని ఆలోచించడంలేదు. గత ప్రభుత్వం అర్హత కలిగిన మత్స్యకారులకు పది వేలు చొప్పున బ్యాంకు ఖాతాలో జమచేసింది. అధికారంలోకి వస్తే వేట నిషేధ కాల పరిహారం రూ.20 వేలకు పెంచుతామని ఎన్నికల్లో చంద్రబాబు హామీ ఇచ్చారు. కానీ ఇంతవరకూ మత్స్యకారులకు పరిహారం చెల్లించకపోవడంతో గతేడాది వేట నిషేధపు రోజుల్లో చేసిన అప్పులు ఈనాటికీ మత్స్యకారులు తీర్చుకోలేకపోయారు. బ్యాంకులు, వ్యాపారులు వద్ద తనఖా పెట్టిన బంగారం విడిపించుకోలేకపోయారు.

జిల్లాలో 73 కిలోమీటర్ల సముద్ర తీరంలో 28 మత్స్యకార గ్రామాలున్నాయి. పరవాడ, అచ్యుతాపురం, రాంబిల్లి, ఎస్.రాయవరం, నక్కపల్లి, పాయకరావుపేట మండలాల్లో 71,784 మంది మత్స్యకారులున్నారు. 2,360 బోట్లలో మిగతా 2లో..



కైలాసపట్నంలో మృతుల కుటుంబాలను కలిసిన సిపిఎం నాయకులు లోకనాథం, తదితరులు

బాణసంచా పేలుడు

క్షతగాత్రులను పట్టించుకోరా..?

- ప్రభుత్వ తీరుపై సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం మండిపాటు
- కెజిహెచ్‌లో బాధితులకు పరామర్శ

కైలాసపట్నంలోని బాణసంచా తయారీ కేంద్రంలో సంభవించిన పేలుడులో గాయపడి విశాఖ కెజిహెచ్‌లో చికిత్స పొందుతున్న వారిని ప్రభుత్వం, అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం అన్నారు. కెజిహెచ్‌లో చికిత్స పొందుతున్న వారిని, కైలాసపట్నంలో మృతుల కుటుంబాలను ఆయన సోమవారం పరామర్శించారు. పార్టీ అనకాపల్లి జిల్లా కార్యదర్శి, జి.కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.అప్పలరాజు ఆయన వెంట ఉన్నారు. కట్టుకోవడానికి బట్టలు కూడా లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని క్షతగాత్రులు సిపిఎం బృందం వద్ద వాపోగా వారికి వెంటనే నాయకులు వస్త్రాలను అందజేశారు. ప్రమాదంలో మృతి చెందిన వారికి రూ.కోటి చొప్పున పరిహారం ఇవ్వాలని లోకనాథం డిమాండ్ చేశారు.

(ప్రధాన వార్త మెయిన్‌లో..)

గర్భిణిని హత్య చేసిన భర్త

వార్త 3లో..

వక్ఫ్ సవరణపై నేడు రౌండ్ టేబుల్ సమావేశం

వార్త 2లో..

బెట్టింగ్‌లో నష్టపోయి ఆత్మహత్యాయత్నం

వార్త 3లో..



విశాఖలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పిస్తున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్

మహనీయుడు.. అంబేద్కర్

వాడవాడలా జయంతి వేడుకలు

వార్తలు 5, 7 పేజీల్లో..

అమెరికా పెంచిన సుంకాలతో..

భారత ఆర్థిక వ్యవస్థకు ప్రమాదం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ

ఇటీవల అమెరికా పెంచిన సుంకాలతో భారత ఆర్థిక వ్యవస్థకు రానున్న రోజుల్లో ప్రమాదం ఏర్పడనుందని ప్రముఖ అర్థ శాస్త్ర ఆచార్యులు డాక్టర్ కె.పద్మ అన్నారు. అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం 'ట్రంప్ వాణిజ్య యుద్ధం - భారత్‌పై ప్రభావం' అన్న అంశంపై సదస్సు నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం నిర్వహణ కమిటీ సభ్యులు కామేశ్వరరావు అధ్యక్షతన ఈ సదస్సు సాగింది. దీనికి ముఖ్య వక్తగా హాజరైన పద్మ మాట్లాడుతూ ప్రస్తుతం అమెరికా అనుసరిస్తున్న విధానాలకు కారణాలను తెలియజేశారు. ట్రంప్ తాజా నిర్ణయాలతో ఉద్యోగ భద్రతకు ప్రమాదం ఏర్పడనుందన్నారు. ప్రస్తుతం దేశాల మధ్య ఉన్న అంతరాల కారణంగా సుంకాల విధింపు ప్రారంభమైందని తెలిపారు. ఇటీవల అమెరికా పెంచిన సుంకాల ద్వారా స్టాక్ మార్కెట్లు పతనమై అమెరికా ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దెబ్బతిందన్నారు. సుంకాల పెంపు ద్వారా వాటిల్లే నష్టాలను తెలియజేశారు. సుంకాలు ఇలానే కొనసాగితే భారతదేశంలోని ఒక్క ఆక్వా రంగంలోనే 50 లక్షల మంది ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని, ఎంఎస్ఎంఇ పరిశ్రమ తీవ్ర సంక్షోభంలోకి మిగతా 2లో..



సదస్సులో మాట్లాడుతున్న పద్మ, వేదికపై డాక్టర్ బి.గంగారావు, కామేశ్వరరావు

మొదటి పేజీ తరువాయి..

ఏడాదిగా ఎదురుచూపు

14,160 మంది మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్తున్నట్లు మత్స్యశాఖాధికారులు గుర్తించారు. గతేడాది వేటకు వెళ్లిన 12,996 మందిలో పరిహారానికి అర్హులుగా 10,750 మందిని గుర్తించి ప్రభుత్వానికి జాబితాను నివేదించారు. ఏ ఒక్కరికీ పరిహారం ప్రభుత్వం చెల్లించలేదు. గతం కంటే చేపల వేటకు వెళ్లిన వారి సంఖ్య ఈ ఏడాది పెరిగింది. అర్హులను గుర్తించేటప్పుడు వేటకు వెళ్లిన వారిలో ఎంతమందిని అర్హులుగా గుర్తించి, ఎంతమంది పరిహారానికి దూరం చేస్తుందో ప్రభుత్వం విధించబోయే నిబంధనలను బట్టి ఆధారపడివుంటుంది. వేట నిషేధ కాలంలో మత్స్యకారులకు జీవన భృతి కింద పరిహారం ఇవ్వడం ప్రభుత్వాల విధి. కానీ ప్రభుత్వం ఆ పరిహారం చెల్లింపులో అనేక ఆంక్షలు పెట్టి, వేటకు వెళ్లిన వారి సంఖ్యను తగ్గించేలా నియమ నిబంధనలు రూపొందించి, చివరకు పరిహారమే ఇవ్వని పరిస్థితి వుంది.

సముద్రంలో చేపల వేటకు వెళ్తున్న మత్స్యకార గ్రామాలు: అచ్యుతాపురం మండలంలో తంతడివాడపాలెం, పూడిమడక, కొండపాలెం, పరవాడ మండలంలో ముత్యాలమ్మపాలెం, తిక్కవానిపాలెం, రాంబిల్లి మండలంలో వెంకయ్యపాలెం, ఆర్.వాడ పాలెం, వాడనర్సాపురం, కొత్తపట్నం, ఎస్.రాయవరం మండలంలో బంగారమ్మ పాలెం, రేవుపోలవరం, కొత్తరేవుపోలవరం, నక్కపల్లి మండలంలో డిఎల్.పురం, చినతీనార్ల, దొండవాక, రాజయ్యపేట, బోయపాడు, అమలాపురం, పెదతీనార్ల, బంగారమ్మపేట, పాయకరావుపేట మండలంలో పెంటకోట, రాజవరం, గజపతినగరం, రత్నమయ్యపేట, వెంకటనగరం, రాజానగరం, కొర్లయ్యపేట, పల్మాన్‌పేట.

భీమునిపట్నం : మండలంలో ఇటు అన్నవరం మొదలు అటు మంగమారిపేట వరకు సుమారు 18 కిలోమీటర్ల మేర తీర ప్రాంతం ఉంది. వేట నిషేధ కాలం అమల్లోకి రావడంతో అక్కడి మత్స్యకారుల బోట్లన్నీ సోమవారానికే ఒడ్డుకు చేరాయి. గత ఏడాదికి సంబంధించిన వేట నిషేధ పరిహారం కోసం ఇక్కడి మత్స్యకారులంతా ఎదురుచూస్తున్నారు.

అమెరికా పెంచిన సుంకాలతో.. భారత ఆర్థిక వ్యవస్థకు ప్రమాదం

వెళుతుందని అన్నారు. మరో వక్త అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం కార్యదర్శి డాక్టర్ బి.గంగారావు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా అమెరికాకు దిగుమతి అవుతున్న వస్తువులపై సుంకాలను పెంచి ఆయా దేశాల ఆర్థిక వ్యవస్థలను విచ్ఛిన్నం చేసేందుకు ట్రంప్ పన్నాగం పన్నారన్నారు. ముఖ్యంగా భారతదేశం నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యేటటువంటి వస్తువులపై 35 శాతం ఎగుమతి సుంకాన్ని పెంచారని, తద్వారా భారతీయ వస్తువులను అమెరికా మార్కెట్లోకి రాకుండా చూస్తున్నారని తెలిపారు. భారత ప్రభుత్వం అమెరికాకు లొంగిపోయి దేశ ప్రయోజనాలను తాకట్టు పెట్టిందన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను విచ్ఛిన్నం చేసే విధంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు.

విశాఖ పోర్టును సందర్శించిన అమెరికా బృందం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖపట్నం పోర్టును అమెరికా ప్రతినిధి బృందం శనివారం సందర్శించింది. యునైటెడ్ స్టేట్స్ నేవీ కెప్టెన్ అలన్ ఎం.బేకర్ నేతృత్వంలో వచ్చిన అమెరికా ప్రతినిధి బృందానికి పోర్ట్ డిప్యూటీ ఛైర్మన్ దుర్గేశ్ కుమార్ దూబే స్వాగతం పలికారు. అనంతరం విశాఖపట్నం పోర్టులో అందుబాటులో ఉన్న విభిన్న మౌలిక సదుపాయాలు, కార్గో నిర్వహణ సామర్ధ్యాలు, ఆధునికీకరణ, యాంత్రీకరణ, కవర్డ్ స్టోరేజ్ సదుపాయాలు, సోలార్ పవర్, పారిశ్రామిక అవసరాల కోసం ఎస్‌టిపి వాటర్ ట్రీట్మెంట్, పెట్టుబడి అవకాశాలు, భారతదేశం - అమెరికా మధ్య పోర్టు ద్వారా వాణిజ్య సంబంధాల ప్రాధాన్యత గురించి పోర్ట్ అధికారులు అమెరికా ప్రతినిధి బృందానికి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. దుర్గేశ్ కుమార్ దూబే మాట్లాడుతూ భారతదేశంతో వ్యాపార అవకాశాలను పరిశీలించాల్సిన అవసరాన్ని, విశాఖపట్నం పోర్టులో ఉన్న మౌలిక వసతుల ప్రయోజనాలను ఉపయోగించుకోవాలని అమెరికా ప్రతినిధులకు సూచించారు. విశాఖపట్నం పోర్టులో ఉన్న ఫ్రీ ట్రేడ్ జోన్, క్రూయిజ్ టూరిజం వంటి అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. భారత ప్రభుత్వ లుక్ ఈస్ట్ పాలసీతో విశాఖపట్నం పోర్టుకు అమిత ప్రాధాన్యత కలిగిందని వెల్లడించారు. సమావేశంలో విపిఎ విభాగాధిపతులు, సీనియర్ అధికారులు హాజరయ్యారు.



పోర్టు అధికారులతో సమావేశమైన అమెరికా ప్రతినిధులు

స్వయం ఉపాధి పథకాలకు
దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖపట్నం జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార సంస్థ 2025-26 ఆర్థిక సంవత్సరానికిగాను ఎస్‌సి నిరుద్యోగ యువతకు రూ.16.88 కోట్ల విలువగల 32 రకాల వివిధ స్వయం ఉపాధి పథకాలను అమలు చేసేందుకు ఆమోదం తెలిపిందని విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకాలకు ఈ నెల 14 నుంచి మే 10వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు చేసే అభ్యర్థుల వయస్సు 21 నుంచి 50 సంవత్సరాలలోపు ఉండాలని పేర్కొన్నారు. ఆధార్ కార్డు, పాన్ కార్డు, తెల్ల రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం కలిగి ఉండాలన్నారు. ట్రాన్స్‌పోర్టు సెక్టార్‌కు దరఖాస్తు చేసుకున్న వారికి డ్రైవింగ్ లైసెన్స్ అవసరమని తెలిపారు. జిల్లాలో మొత్తం 406 యూనిట్లకుగాను రూ.16.88 కోట్లను మంజూరు చేసినట్టు వెల్లడించారు. అందులో రూ.6.68 కోట్లు సబ్సిడీగానూ, బ్యాంకు లోను రూ.9.35 కోట్లుగానూ, లబ్ధిదారుని వాటా రూ.0.84 కోట్లుగానూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అందులో కనిష్టం రూ.లక్ష నుండి గరిష్టంగా రూ.4 లక్షల వరకు సబ్సిడీతో కూడిన ఐఎస్‌బి సెక్టార్, ట్రాన్స్‌పోర్టు సెక్టార్ అగ్రికల్చర్ సెక్టార్ పథకాలకు రుణాలు మంజూరు చేయనున్నట్టు పేర్కొన్నారు.

ఈ స్వయం ఉపాధి పథకంలో ఫ్లవర్ బొకే మేకింగ్, డెకరేషన్, వర్మీ కంపోస్టింగ్, ఆర్గానిక్ మాన్యుర్, వెబ్‌సైట్ డెవలప్మెంట్, ఐటి సర్వీసెస్, ఎల్ఇడి బల్బ్స్, ఎనర్జీ సేవింగ్, డివైజ్ అసెంబ్లింగ్, ప్లంబింగ్, ఎలక్ట్రీషియన్ సర్వీసెస్, వాటర్ బాటిల్ రీఫిల్, ప్యూరిఫికేషన్ కియోస్క్, వాటర్ రీసైక్లింగ్, అప్ సైక్లింగ్ బిజినెస్, మొబైల్ రిపేరింగ్, ఎలక్ట్రానిక్ సర్వీసెస్, సోప్, డిటర్జెంట్, మేకింగ్, ఫిష్ ఫార్మింగ్ (అగ్రికల్చర్), అడ్వెంచర్ టూరిజం, మొబైల్ కార్ వాష్ అండ్ సర్వీస్, బేకరీ అండ్ కన్ఫెక్షనరీ యూనిట్, బ్రిక్లిన్, ఫ్లైయాష్ బ్రిక్ ప్రొడక్షన్, సిల్క్ ప్రొడక్షన్, వాటర్ ప్యూరిఫికేషన్, వెల్డింగ్, ఫ్యాబ్రికేషన్ యూనిట్, జూట్ బ్యాగ్, ఇకో - ఫ్రెండ్లీ ప్రొడక్ట్ మేకింగ్, సోలార్ ఎనర్జీ ప్రొడక్ట్ సేల్స్, ఇన్‌స్టలేషన్, సోలార్ ప్యానెల్ అసెంబ్లింగ్, ఇన్‌స్టలేషన్, కాయిర్ ప్రొడక్ట్ మ్యానుఫ్యాక్చరింగ్, ఫొటోగ్రఫీ అండ్ వీడియోగ్రఫీ, ఆయుర్వేదిక్ క్లినిక్, జెనరిక్ మెడికల్ షాప్, బ్యూటీ పార్లర్, మెడికల్ ల్యాబ్, ఇవి బ్యాటరీ ఛార్జింగ్ యూనిట్, పాసింజర్ ఆటో (3 వీలర్- (ఇ-ఆటో)), పాసింజర్ ఆటో (4 వీలర్), ప్యాసింజర్ కార్స్ (4 వీలర్), గూడ్స్ ట్రక్, ట్రాన్స్‌ఫర్ అగ్రికల్చర్ పర్పస్ (గ్రూప్ అక్టివిటీ) మొదలగు వాటికి రుణాలు మంజూరు చేయనున్నట్టు తెలిపారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

IN THE HONOURABLE COURT OF THE IV th ADDITIONAL DISTRICT JUDGE(SC & ST COURT) AT SRIKAKULAM
OS 39/2025

BETWEEN:
DIVVALA MADHURI ...PLAINTIFF
AND
DUVVADA VANI and 6 others ... DEFENDENTS
To
D-7: SANAPALA PRATIBHA, W/o Sanapala Bharat, aged: 40 years R/at C/o Sanapala Jagannadha Rao, Rtd. SBI Officer, MVV City, Opp. Stadium, Madhuravada, Visakhapatnam city and district,

NOTICE

Please take notice that the above **OS 39/2025** against you others and the same is posted to **24.04.2025** for your appearance before the Honourable court therefore you are hereby directed to appear before the Honourable court on **24.04.2025 at 10.30 A.M** either in person or through an Advocate for failing counter if any other wise which the matter will be decided in your absence.

KONKYANA SUBHASH, Advocate
New Colony, Srikakulam,
Cell: 98491 40211

వక్ఫ్ సవరణపై నేడు రౌండ్ టేబుల్ సమావేశం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : వక్ఫ్ చట్ట సవరణలకు వ్యతిరేకంగా ఆవాజ్ విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం డాబాగార్డెన్స్‌లోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో ఉదయం 10 గంటలకు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.ఎ.ఆష్రఫ్ తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వక్ఫ్ సవరణ బిల్లును పార్లమెంట్ ఆమోదించడాన్ని తమ సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. కొత్త వక్ఫ్ సవరణ చట్టం తేవడం ద్వారా రాజ్యాంగంపైనా, మైనారిటీల హక్కులపైనా కేంద్రం దాడి చేస్తోందన్నారు. దేశ లౌకిక కూర్పును దెబ్బతీస్తూ మత పరంగా చీలికలను పెంచుతున్న ఈ చట్టానికి వ్యతిరేకంగా ఆవాజ్ పోరాటం చేయనుందన్నారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకూ ముస్లిము మైనారిటీలపై దాడులు తీవ్రమయ్యాయని తెలిపారు. మంగళవారం జరిగే రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రజా సంఘాలు నాయకులు, మేధావులు, విద్యావంతులు, యువకులు, ముస్లిం మత పెద్దలు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. మీడియా సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షులు ఎమ్‌డి అయుబ్, జిల్లా నాయకులు అబ్దుల్ మునీర్ మునుషా, కెయుజెడ్.ఖాన్ పాల్గొన్నారు.

IN THE HON'BLE COURT OF THE XII ADDL. DISTRICT JUDGE cum M.A.C.T. AT: VISAKHAPATNAM
M.O.P. 646/2024

Between:
Uppada Lakshmi & 3 others ...Petitioners
And:
Parupalli Krishna & 2 others ...Respondents

NOTICE

To,
Respondent No.2:
Chukkala Adinarayana,
S/o. Suryanarayana,
Hindu, aged not known but Major
R/at D.No.1-166,
Pilakavanipalem,
Near Pothinamallayyapalem,
Visakhapatnam.

Please take notice that the above named petitioners herein has filed the above M.O.P. against you and other respondents for claiming compensation and the matter stands posted to **01-05-2025** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **01-05-2025 at 10:30 A.M.** in the above Hon'ble Court, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
B. RAMA GOPALA RAJU,
CH. GEETHA, Advocates
Narsipatnam, Anakapalli District.

IN THE HON'BLE COURT OF THE II ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) AT: VISAKHAPATNAM
E.P.125/2023 in O.S.476/2019

Between:
Sri Singampalli Maheswara Rao ...Decree Holder
And:
Smt. Muppena Manikyam ...Judgment Debtor

NOTICE

To,
J.Dr: Smt. Muppena Manikyam,
W/o. Late Sukumara Chandra Mohan,
Hindu, aged 80 years,
R/at D.No.9-30,
Valli Nagar, Madhurawada,
Visakhapatnam.

Please take notice that the above named D.Hr filed the above E.P. seeking attachment and sale of the schedule properties, and other reliefs and in the said E.P. though the notices were sent to you many a time through Court and R.P but you have intentionally avoided to receive the same and the Hon'ble Court was pleased to issue notice through this paper publication. Therefore, please take notice that the above matter stands posted to **30-04-2025** for your appearance. You have to attend either in person or through your counsel on that day at about **10:30 A.M.** in the above stated Hon'ble Court, failing which the matter will be decided in your absence.

(By Orders of the Hon'ble Court)
V.S. PAVAN,
Advocate for D.Hr
Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE III ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) AT: VISAKHAPATNAM
O.S. 840 / 2022

Between:
Smt. Nakka Satyavathi ... Plaintiff
And:
Nakka Mangamma & 16 Others ... Defendants

SUMMONS TO D1 to D3, D5 to D8 & D 13 to D 16

To,
D-1: Nakka Mangamma
W/o. (L) Krishna Murthy, D.No. Not Known to the Plaintiff, Kancharapalem, Visakhapatnam-530008.
D-2: Nakka Kalibabu, S/o. (L) Nakka Krishna Murthy Presenty D.No. Not Known to the plaintiff Sheela Nagar, Visakhapatnam-530012 (Retired Employee, Karagpur Major)
D-3: Nakka Kameswari
D/o. (L) N.Krishna Murthy,
R/o. D.No. Not Known to the Plaintiff, Kancharapalem,Visakhapatnam-530008.
D-5: Nakka Tharakeswari
D/o. (L) N.Krishna Murthy, Divorced R/o. D.No. Not Known to the Plaintiff, -Rest Do-
D-6: Nakka Vijaya D/o. (L) N.Krishna Murthy, W/o. Sanjeev, R/o. D.No. Not Known to the Plaintiff, -Rest Do-
D-7: Kalyani,
D/o. (L) N.Krishna Murthy, -Rest Do-
D-8: Aruna
D/o. (L) N.Krishna Murthy, -Rest Do-
D-13: Varalakshmi,
D/o. (L) Gangaraju, W/o.Eswara Rao, R/o. D.No. Not Known to the Plaintiff Plangarjarripalem, Visakhapatnam-18
D-14: Nakka Venkata Krishna
S/o. Late Sambasiva Rao, R/o. Flat No.201, Hema Vihar, Kona Street, Chinnawaltair, Visakhapatnam-530003.
D-15: Nakka Paravathi, W/o. Krishna
D/o. Late Sambasiva Rao, D.No. Not Known to the Plaintiff, Highway Road, Near Kota, Vizianagaram. 18-12-10, Vizianagaram, Vizianagarm Dist-535002.
D-16: B.Padma, D/o. Late Sambasiva Rao, W/o. not known to the plaintiff Pedawaltair, Visakhapatnam-530017.

Please take Summons/Notice in the above matter where the appearance of the above stated Defendants stands posted to **01-05-2025**, before the above mentioned court by **10-30 A.M.** personally or any advocate authorised by you on your behalf of to give answer, in the above matter, failing which, the matter will be decided in your absence and proceede the above matter against you.

(By the Order of the Court)
S.V.RATNAKAR RAO
Advocate, Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE III ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) AT: VISAKHAPATNAM
I.A. 376 / 2022 in O.S. 840 / 2022

Between:
Smt. Nakka Satyavathi ... Petitioner / Plaintiff
And:
Nakka Mangamma & 16 Others ... Respondents / Defendants

NOTICE TO R1 to R3, R5 to R8 & R 13 to R 16

To,
R-1: Nakka Mangamma
W/o. (L) Krishna Murthy, D.No. Not Known to the Petitioner, Kancharapalem, Visakhapatnam-530008.
R-2: Nakka Kalibabu, S/o. (L) Nakka Krishna Murthy Presenty D.No. Not Known to the Petitioner, Sheela Nagar, Visakhapatnam-530012 (Retired Employee, Karagpur, Major)
R-3: Nakka Kameswari
D/o. (L) N.Krishna Murthy,
R/o. D.No. Not Known to the Petitioner, Kancharapalem,Visakhapatnam-530008.
R-5: Nakka Tharakeswari
D/o. (L) N.Krishna Murthy, Divorced R/o. D.No. Not Known to the Petitioner, -Rest Do-
R-6: Nakka Vijaya D/o. (L) N.Krishna Murthy, W/o. Sanjeev, R/o. D.No. Not Known to the Petitioner, -Rest Do-
R-7: Kalyani, D/o. (L) N.Krishna Murthy, R/o. D.Not not known to the petitioner, Dondaparthi, Visakhapatnam -530016
R-8: Aruna, D/o. (L) N.Krishna Murthy, R/o. D.Not not known to the petitioner, Kancharapalem, Visakhapatnam-530008
R-13: Varalakshmi, D/o. (L) Gangaraju, R/o. D.No. Not Known to the Petitioner, Plangarjarripalem, Visakhapatnam-18
R-14: Nakka Venkata Krishna
S/o. Late Sambasiva Rao, R/o. Flat No.201, Hema Vihar, Kona Street, Chinnawaltair, Visakhapatnam-530003.
R-15: Nakka Paravathi, W/o. Krishna
D/o. Late Sambasiva Rao, D.No. Not Known to the Petitioner, Highway Road, Near Kota, Vizianagaram. 18-12-10, Vizianagaram, Vizianagarm Dist-535002.
R-16: B.Padma, D/o. Late Sambasiva Rao, W/o. not known to the Petitioner Pedawaltair, Visakhapatnam-530017.

Please take notice in the above matter where the appearance of the above stated respondents stands posted to **01-05-2025**, before the above mentioned court by **10-30 A.M.** personally or any advocate authorised by you on your behalf of to give answer, in the above matter, failing which, the matter will be decided in your absence and proceede the above matter against you.

(By the Order of the Court)
S.V.RATNAKAR RAO
Advocate, Visakhapatnam.

వేలం ప్రకటన
మహారాజశ్రీ అనకాపల్లి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టులో
E.P.No.31/2022 in O.S.No. 153/2017

బిట్వీన్:
సీరంశెట్టి నూకరాజు (died) మరొకరు ... డిక్రీహోల్డర్స్
అండ్:
తేలు పైడిరాజు ... జడ్జిమెంటు డేటార్

పై నెంబరు డిక్రీ బాకీ రాబట్టే నిమిత్తం ఈ దిగువ షెడ్యూల్ స్థిరాస్తులను వేలం వేయించ గోరి డిక్రి హోల్డర్ పై నెంబరు అమలు దాఖలు చేసియున్నారు. గావున కోర్టు వారు **తే: 2-5-2025దిన ఉదయం 10-30 గంటలకు** షెడ్యూల్ స్థిరాస్తుల వేలంకు గాను ఆర్డర్ చేసినారు. గావున వలయువారు సదరు కోర్టు వారు జరిగించే వేలంలో కోర్టు వారి షరతులకు లోబడి వేలంలో పాల్గొనవచ్చును. ఇంకనూ సదరు వేలం గురించి ఏమయినా భోగట్టా అవసరమయినచో ఈలోగా కోర్టు పని వేళలలో కోర్టు ఆఫీసు నందు డిక్రీహోల్డర్ అడ్వకేట్ గారి ఆఫీసు నందు గాని సంప్రదించవచ్చును.

వేలం ఆస్తి వివరం

1వ ఐటం: అనకాపల్లి జిల్లా, పరవాడ మండలం, లంకెలపాలెం సబ్‌రిజిస్ట్రీ ఇలాకా, పెదముషిడివాడ గ్రామంనందలి సర్వేనెంబర్ 104/2 & 4లలో చేరినట్టి య.0.16ట్లు మెట్టు భూమి ఈ హద్దుల సహితంగా:
తూర్పు : తేలు అప్పచిగారి భూమి
దక్షిణం : గెడ్డ
పడమర: కలవలపల్లి సత్యనారాయణగారి భూమి
ఉత్తరం : తేలు అప్పచిగారి భూమి
డిక్రీ హోల్డర్స్ విలువ : రూ. 80,000/-
అమీనా విలువ : రూ. 40,00,000/-
మార్కెట్ విలువ : రూ. 54,20,800/-

2వ ఐటం: అనకాపల్లి జిల్లా, పరవాడ మండలం, లంకెలపాలెం సబ్‌రిజిస్ట్రీ ఇలాకా, పెదముషిడివాడ గ్రామంనందలి సర్వేనెంబర్ 351 డోర్ నెంబర్ 1-12 గలిగిన ఆర్.సి.సి. స్లాబ్ ఇల్లు ఈ హద్దుల సహితంగా:
తూర్పు : రోడ్
దక్షిణం : తేలు రమేష్‌గారి ఆస్థి
పడమర: గెడ్డ గుండా రహదారి
ఉత్తరం : తేలు రమేష్‌గారి భూమి
కొలతలు : తూర్పు పడమరలకు : 35 అ॥లు
ఉత్తర దక్షిణములకు : 40 అ॥లు
డిక్రీ హోల్డర్స్ విలువ : రూ. 1,00,000/-
అమీనా విలువ : రూ. 10,00,000/-
మార్కెట్ విలువ : రూ. 23,58,850/-

వాయిదా తేది: 02-05-2025

సిహెచ్.ఎస్.ఎస్.రామచంద్రరావు అడ్వకేట్,
శేఖరరావు పెట్రోల్ బంకు ఎదురుగా,
మెయిన్‌రోడ్, అనకాపల్లి.

రాళ్లు తేలిన రోడ్డు

ప్రయాణాలకు యాతన



రాళ్లు తేలి ఉన్న తునిపాలెం రహదారి

ప్రజాశక్తి -పద్మనాభం : దశాబ్దాల క్రితం నిర్మించిన రోడ్డుపై నేడు రాళ్లు తేలడంతో ప్రయాణానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పద్మనాభం మండలం మద్ది గ్రామపంచాయతీ పరిధి తునిపాలెం గ్రామంలో సుమారు 100 కుటుంబాలు వ్యవసాయం, పాడి పోషణ, మేకలు గొర్రెలు, కోళ్ల పెంపకం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాయి. ఈ గ్రామంలో ఎవరికి జ్వరం వచ్చినా, గర్భిణీలు చిన్నపిల్లలు వ్యాధులు బారిన పడినా వైద్యం అందని ద్రాక్షగా ఉండేది. ఎక్కడికి వెళ్లాలన్నీ రోడ్డు సౌకర్యం లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. వీరి కష్టాలను గమనించిన మాజీ ఎమ్మెల్యే కర్రి సీతారాం, అప్పటి మద్ది సర్పంచ్ కె.రాంబాబు 2007లో రూ.70 లక్షలతో గ్రామానికి పక్కా రోడ్డు వేయించారు. దీంతో ఆ గ్రామ ప్రజలు కష్టాలు తీరాయి. అయితే తర్వాత రోడ్డు గురించి ఎవరూ పట్టించుకోకపోవడంతో పూర్తిగా మరమ్మతులకు గురైంది. ఇప్పుడు ఈ రోడ్డుపై ప్రయాణం చేయాలంటే బెంబేలెత్తిపోతున్నారు. రోడ్డంతా అడుగడుగునా గుంతలు పడింది. రాళ్లు తేలి ద్విచక్రవాహనాలు, సైకిళ్ల అదుపుతప్పి పడిపోతున్నాయి. ఈ రోడ్డుకు ఒకవైపు చెరువు, మరో వైపు రైతుల పొలాలు ఉన్నాయి. ఎటువైపు జారి పడినా ప్రమాదం తీవ్రంగా ఉంటుంది. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పూరిళ్లు దగ్ధం

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలోని ముకుంద రాజుపేట ఎస్సీ కాలనీలో సోమవారం ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో కొత్వాల నరసమ్మ, కొత్వాల లోవరాజుకు చెందిన పూరిళ్లు దగ్ధమయ్యాయి. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో రెండు తులాల బంగారం, ఇంట్లో ఉన్న సామగ్రి అంతా కాలి బూడిదయ్యాయి. సుమారుగా ఐదు లక్షలు నష్టం వాటిల్లినట్లు అంచనా వేశారు.

నేడు విద్యుత్ అంతరాయం

ప్రజాశక్తి -ఆనందపురం : ఆనందపురం 33/11కెవి సబ్ స్టేషన్ నిర్వహణ పనుల నిమిత్తం మంగళవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఎఇ అప్పలనాయుడు తెలిపారు. ఆనందపురం, వేములవలస, ఎల్వి.పాలెం, ఈవి.పాలెం, పాలవలస, గుడిలోవ, బాకురుపాలెం, ఐటిబిపి, పందలపాక, పొడుగుపాలెం, చందక, కుసులవాడ, గొట్టిపల్లి, జగన్నాధపురం, వెంకటాపురం తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని, గృహ, వ్యవసాయ, పారిశ్రామిక వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

శరవేగంగా క్రీడా కోర్టు పనులు

ప్రజాశక్తి- ఆనందపురం : కేంద్ర ప్రభుత్వ పిఎంశ్రీ పథకం కింద ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎంపిక కావడంతో క్రీడా మైదానం అభివృద్ధి పనులు చేపట్టారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.రామకృష్ణపట్నాయక్, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రసాద్, సైన్స్ ఉపాధ్యాయులు బి.ముత్యాలనాయుడు ఆధ్వర్యాన మైదానంలో 100 మీటర్ల రన్నింగ్ ట్రాక్, కబడ్డీ కోర్టు, క్రికెట్ పిచ్, వాలీబాల్, షటిల్ కోర్టులను తీర్చిదిద్దే చర్యలు చేపట్టారు. ప్రస్తుతం కబడ్డీ, వాలీబాల్, షటిల్ కోర్ట్, క్రికెట్ పిచ్ తయారుకావడంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



షటిల్ కోర్టుకు వేసిన రంగులు

ప్రకృతి వ్యవసాయ రైతులకు సన్మానం

ప్రజాశక్తి-యంత్రాంగం

పద్మనాభం: మండలంలోని కోరాడ యూనిట్ పరిధిలో ప్రకృతి వ్యవసాయం చేసిన రైతులను సోమవారం గ్రామంలో సన్మానించారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న పల్లి మహేష్, పిన్నింటి రమణ, విద్యాసాగర్, హేమ సుందర్‌ను ప్రకృతి వ్యవసాయ సిబ్బంది విద్యాసాగర్, హేమసుందర్ సన్మానించారు. రైతుల కృషిని గుర్తించి వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కోరాడ యూనిట్‌కు చెందిన కోరాడ అప్పలనారాయణ, పాండ్రంగి గ్రామానికి చెందిన కృష్ణ తదితరులు తమ అనుభవాలను పంచుకున్నారు.

తగరపువలస : ప్రకృతి వ్యవసాయం సాగులో మెరుగైన ఫలితాలు సాధిస్తున్నందుకు భీమిలి మండలం మజ్జిపేటలో అదే గ్రామానికి చెందిన సర్పంచ్ మజ్జి సూరినాయుడు, కె.అచ్యుతరావు, ఎన్.శ్రీనివాసరావును సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మజ్జి వెంకటరావు, పిఎండిఎస్ సంస్థ ప్రతినిధులు విద్యాసాగర్, హేమసుందర్, ఉష తదితరులు పాల్గొన్నారు



సర్పంచ్ సూరినాయుడును సన్మానిస్తున్న సంస్థ ప్రతినిధులు

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం



వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

ప్రజాశక్తి - యంత్రాంగం

విశాఖ కలెక్టరేట్ : విశాఖలో సోమవారం ఘనంగా అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. అగ్నిప్రమాదంలో మరణించిన వారికి నివాళ్లర్పిస్తూ, ప్రజలకు ప్రమాదాలపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని సూర్యాబాగ్‌లోని అగ్నిమాపక కేంద్రంలో జిల్లా అగ్ని మాపక అధికారి ఎస్.రేణుకయ్య ప్రారంభించారు. అగ్ని మాపక వాహనాల ఊరేగింపు ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ముందుగా వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.

సబ్బవరం : స్థానిక అగ్నిమాపక కేంద్రంలో సోమవారం అగ్నిమాపక వారోత్సవాలను అగ్నిమాపక అధికారి జీ.వీ సత్యరాజు ప్రారంభించారు., అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్లను విడుదల చేసారు. ముందుగా 2024లో అగ్ని ప్రమాదంలో అమరులైన వారికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఈనెల 14 నుంచి ఏప్రిల్ 20వ తేదీ వరకు వరకు అగ్ని మాపక భద్రతపై ప్రజలకు, విద్యా సముదాయాలు, ఆసుపత్రులకు ,పరిశ్రమలు,బహుళ అంతస్తు భవనాలు, వ్యాపార భవనాలు , పెట్రోల్ బంకులు, అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


తగరపువలస : చిట్టివలస అగ్నిమాపక కేంద్రంలో సోమవారం అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. అగ్నిమాపక శాఖ అధికారి జి.శ్రీనివాసరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో చిప్పాడ, దివీస్, సిఎస్ఆర్ మేనేజర్ డి.సురేష్‌కుమార్, ఎంఎఫ్‌సి చైర్మన్ నాగరాజు జెండా ఊపి వారోత్సవాలు ప్రారంభించారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలు, పోస్టర్లు ఆవిష్కరించారు. అగ్నిమాపక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



వారోత్సవాలను ప్రారంభిస్తున్న సత్యరాజు

నేరాలు ఘోరాలు

గర్భిణిని హత్య చేసిన భర్త



ప్రజాశక్తి -మధురవాడ : నిండు గర్భిణిని భర్తే హత్య చేసిన ఘటన మధురవాడ మిథిలాపురి వుడా కాలనీలో సోమవారం చోటు చేసుకుంది. పోతిన మల్లయ్య పాలెం సిఐ జి.బాలకృష్ణ కథనం ప్రకారం... అనకాపల్లి జిల్లా అడ్డురోడ్డు ప్రాంతానికి చెందిన కె.అనూష, దువ్వాడ ప్రాంతానికి చెందిన గెడ్డడ జ్ఞానేశ్వర్ 2022లో ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. జివిఎంసి 8వ వార్డు పరిధి మిథిలాపురి వుడా కాలనీ ఆర్‌టిసి డిపో సమీపంలో నివాసముంటున్నారు. అనూష ప్రస్తుతం నిండు గర్భవతిగా ఉంది. ఆమెను ఆసుపత్రిలో చేర్పించాల్సి ఉంది. ఆదివారం రాత్రి భార్యాభర్తల మధ్య వివాదం జరగడంతో సోమవారం తెల్లవారుజామున చున్నీని ఆమె మెడకు చుట్టి హత్యకు పాల్పడ్డాడు. అనంతరం అనూషకు ఆరోగ్యం బాగోలేదని ఆమె కుటుంబీకులకు చెప్పడంతో వారు వచ్చి కెజిహెచ్‌కు తరలించారు. అప్పటికే ఆమె మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

జ్ఞానేశ్వర్‌కు మరొక మహిళతో వివాహేతర సంబంధం ఉందన్న విషయంపై తరచుగా భార్యాభర్తల మధ్య గొడవ జరుగుతూ ఉండేదని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతురాలు తల్లి పద్మ ఫిర్యాదు మేరకు సిఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

బెట్టింగ్‌లో నష్టపోయి ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి -మధురవాడ : బెట్టింగ్‌లో నష్టపోయి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నిస్తున్న వ్యక్తిని పోతిన మల్లయ్య పాలెం పోలీసులు రక్షించారు. సిఐ జి.బాలకృష్ణ కథనం ప్రకారం... గాజువాక ప్రాంతానికి చెందిన కె.సురేష్ పిఎం పాలెం చివరి బస్టాప్ వద్ద నివాసముంటున్నాడు. ఇక్కడి మిరాకిల్ ఐటి కంపెనీలో పనిచేస్తున్నాడు. సురేష్ బెట్టింగ్‌లో రూ.20 లక్షలు పోగొట్టుకుని ఐటి హిల్స్ ఎదురుగా ఉన్న సముద్రంలో ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించాడు. ముందుగా సురేష్ బెట్టింగ్‌లో డబ్బులు పోగొట్టుకుని ఆత్మహత్య చేసుకుంటున్నట్లు సెల్ఫీ వీడియో విడుదల చేసి 112 కాల్ చేసాడు. అనంతరం రామానాయుడు స్టూడియో ఎదురుగా సముద్రంలో దూకేందుకు ప్రయత్నించాడు. సమాచారం అందుకున్న పోలీసులు రుషికొండ నుంచి ఐటి హిల్స్ ప్రాంతంలో గాలించారు. ఆ ప్రాంతంలో పోలీసులకు చిక్కాడు. అతడికి సిఐ కౌన్సెలింగ్ ఇచ్చి పంపించారు.

రోడ్డు ప్రమాదంలో ఒడిశా వాసి దుర్మరణం

ప్రజాశక్తి - ఆరిలోవ : కారు ఢీకొని ఒడిశాకు చెందిన వ్యక్తి మృతి చెందిన ఘటన బిఆర్‌టిఎస్ రోడ్డు హెల్త్‌సిటీ సమీపంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. దీనికి సంబంధించి పోలీసుల కథనం ప్రకారం... ఒడిశా రాష్ట్రం రాయఘడకు చెందిన విజయ్ పాండా (60) తన కోడలిని ఆరిలోవ హెల్త్‌సిటీలోని ఆసుపత్రిలో ఇటీవల చేర్పించారు. చికిత్స నిమిత్తం ఆసుపత్రి వద్ద ఉంటున్న ఆయ ఆదివారం రాత్రి సుమారు 11 గంటలకు హెల్త్‌సిటీ సమీపంలో చినగదిలి వద్ద బిఆర్‌టిఎస్ రోడ్డు దాటుతున్నారు. ఆసమయంలో హనుమంతవాక నుంచి అడివివరం వైపు వేగంగా వస్తున్న కారు విజయ్ పాండాను బలంగా ఢీకొట్టింది. ప్రమాదంలో విజయ్ పాండా తలకు బలమైన గాయం తగిలి తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికుల సమాచారం మేరకు ఆరిలోవ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ప్రాథమిక వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కెజిహెచ్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వాహనం ఢీకొని గుర్తు తెలియని మహిళ మృతి

ప్రజాశక్తి -నక్కపల్లి: నక్కపల్లి జాతీయ రహదారిపై సారిపల్లిపాలెం జంక్షన్ సమీపంలో ఆదివారం రాత్రి 11 గంటల సమయంలో విశాఖపట్నం వైపు వెళ్లే గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తు తెలియని మహిళ అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్ఐ సన్నిబాబు తెలిపారు. నక్కపల్లి 50 పడకల ఆసుపత్రిలో 48 గంటలపాటు మృతురాలు రక్త బంధువులు గుర్తించేందుకు అవకాశం కల్పించడానికి మృత దేహాన్ని ఉంచనున్నామన్నారు.

రొయ్యల కంపెనీ కాలుష్యంతో ఇబ్బందులు

ప్రజాశక్తి-ఆనందపురం : ఆనందపురం మండలం పందలపాక పంచాయతీ బాకురుపాలెం గ్రామంలో ఫూన్ మెరీన్ రొయ్యల కంపెనీ నుంచి విడుదలవుతున్న వ్యర్థాలు, కెమికల్ నీటి కాలుష్యంతో ప్రజలు, పశువులు వ్యాధుల బారిన పడుతున్నారు. కంపెనీలో రొయ్యల ప్రాసెసింగ్‌లో భాగంగా వ్యర్థ నీటిని ప్రత్యేకమైన ప్రాసెసింగ్ చేసి పొల్యూషన్ లేకుండా పంపించాలి. దీనికి అధికంగా ఖర్చు కావడంతో వ్యర్థ నీరును నేరుగా గెడ్డలోకి విడిచిపెట్టేస్తున్నారు. కెమికల్స్ కలిసిన ఈ నీరు దుర్వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అనేకసార్లు ఫిర్యాదులు చేసినా తూతూ మంత్రంగా నివారణ చర్యలు చేపడుతున్నారని కంపెనీ పక్కన ఉన్న గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కంపెనీని ఆనుకొని గెడ్డ ఉండడంతో వ్యర్థ నీటిని నేరుగా గెడ్డలోకి వదిలేస్తున్నారు. ఈ నీరు అనేక కాలువల్లో కలిసి పిల్ల చెరువుకు చేరుతుంది. ఈ చెరువు నీటిని పశువులతో పాటు గ్రామస్తులు వివిధ అవసరాలకు ఉపయోగిస్తున్నారు. దీని వల్ల బాకురుపాలెం, చిన్నయ్యపాలెం, కుసులవాడ గ్రామస్తులు అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. రొయ్యల కంపెనీ యాజమాన్యానికి ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదని చిన్నయపాలెం గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సిపిఎం ఆధ్వర్యాన ఇటీవల కంపెనీ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ నీరు గెడ్డ వాగులలో ఇంకి భూగర్భ జలాలు కలుషితం అయిపోతున్నాయని, రాబోయే రోజుల్లో ప్రాణాలను హరిస్తాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే చర్మవ్యాధులు, కేన్సర్ తదితర వ్యాధులతో బాధపడుతున్నామని గ్రామస్తులు వాపోతున్నారు. వ్యర్థ నీటిని నేరుగా విడిచిపెడుతున్న కంపెనీపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



గెడ్డలోకి విడిచిపెట్టిన కంపెనీ కాలుష్యకారక నీరు

బుల్లయ్య కళాశాల విద్యార్థులకు సన్మానం

ప్రజాశక్తి-సీతమ్మధార : వాతావరణంలో సమతుల్యత కోసం పయనీరింగ్ బ్లూ కార్బన్ ఎకోసిస్టమ్స్‌లో భాగంగా సముద్ర తీరంలో గడ్డి మైదానాలను ఏర్పాటుచేసి భారతదేశం తరపున ది క్లైమేట్ ట్యాంక్ యాక్సిలేటర్ పోటీలో గెలిచి అమెరికాలో 10రోజులు ఫెలోషిప్, వెయ్యి డాలర్ల ప్రైజ్ మనీ గెలుచుకున్న బిఎస్‌సి సిఎంబిటి చివరి సంవత్సరం చదువుతున్న బుల్లయ్య కళాశాల విద్యార్థులు టి.హర్షిత, ఎ.తేజాంబిక్, ఎం.అశ్విని, జె.కార్తికేయ నారాయణ్‌లను సోమవారం కళాశాలలో చైతన్య స్రవంతి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యాన సన్మానించారు. ఈ సందర్భంగా చైతన్య స్రవంతి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షిరీన్ రహమాన్ మాట్లాడుతూ, ఈ విద్యార్థులు ఒడిశాలోని చిలకా లగూన్ నుంచి సముద్ర గడ్డి మొక్కలైన హాలోఫిలా ఓవాలిస్, హాలోడ్యూల్ పినిఫోలియాలను సేకరించి చెక్క ఫ్రేమ్‌లను ఉపయోగించి రుషికొండ సముద్రగర్భంలో నాటారని తెలిపారు. నలుగురు విద్యార్థులు సముద్ర వాతావరణం పరిరక్షించేందుకు చేపట్టిన ప్రాజెక్టు తమకు నచ్చడంతో వారిని సత్కరించేందుకు ముందుకు వచ్చామని తెలిపారు. నాగార్జున యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ఆచార్య వి.బాలమోహన్ దాస్ మాట్లాడుతూ, సముద్ర వాతావరణాన్ని పరిరక్షించేందుకు సముద్రంలో గడ్డి పెంచడం అవసరమన్నారు. బుల్లయ్య కళాశాల ప్రిన్సిపల్ జిఎస్‌కె.చక్రవర్తి మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు రెండు అంశాల్లో పోటీపడ్డారని, సముద్రంలో గడ్డిపెంపకానికి అవార్డు రావడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య శివరామకృష్ణారావు, కళాశాల కార్యదర్శి జి.మధుకుమార్, సోమేశ్వరరెడ్డి, మాధవి, శైలజ పాల్గొన్నారు.

చనిపోయిన వ్యక్తి కుటుంబానికి న్యాయం చేయాలి

ప్రజాశక్తి- గాజువాక : ఓ ఇంటి వద్ద పెయింటింగ్ పనులు చేస్తూ విద్యుదాఘాతానికి గురై మృతిచెందిన వ్యక్తి కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ 70వ వార్డు పరిధి డ్రైవర్స్ కాలనీలోని యజమాని ఇంటి వద్ద భవన నిర్మాణ కార్మికులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు జి.సూర్యనారాయణ మాట్లాడుతూ, డ్రైవర్స్ కాలనీ ద్రోణంరాజు కల్యాణ మండపం పక్క వీధిలో కర్రి అప్పలరాజు ఇంటి వద్ద పి.రాజేష్ పెయింటింగ్ పనులు చేశాడని తెలిపారు. ఇంటి వద్ద పెయింటింగ్ పనులు చేస్తుండగా హైటెన్షన్ విద్యుత్ వైర్లు తగిలి ప్రమాదానికి గురై ఇటీవల రాజేష్ మృతిచెందాడని వివరించారు. అప్పుడు ఇంటి యజమాని పెద్దల సమక్షంలో రూ.6.50 లక్షల పరిహారం ఇస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఇప్పుడు ఆ డబ్బులు ఇవ్వకుండా ఇంటి యజమాని కర్రి అప్పలరాజు పరారయ్యాడని, దీంతో ఆయన ఇంటి ముందు ఆందోళన చేస్తున్నామని చెప్పారు. న్యాయం జరిగే వరకు ధర్నా కొనసాగిస్తామని స్పష్టంచేశారు.



సాంబశివరావు మాస్టార్‌ను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల కలయిక

ప్రజాశక్తి-కూర్మన్నపాలెం: కణితి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1989-90 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో కలుసుకున్నారు. ఆనాటి విద్యార్థులందరూ ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకున్నారు. అప్పటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ముందుగా పాఠశాలలోని సరస్వతీదేవి విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం కీర్తిశేషులైన ఉపాధ్యాయులకు, తోటి విద్యార్థులకు నివాళులర్పించారు.

ఈ సమావేశానికి పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయులు గరిమెళ్ల సాంబశివరావు, ఎం.కృష్ణారావు, కణితి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రకాష్, అప్పటి ఉపాధ్యాయులు ఎస్.సరోజిని, మహమ్మద్ యూసఫ్, మోసెస్, దేవుడు, అప్పారావు, మన్నాజీ మాస్టర్ తదితరులను ముఖ్యఅతిథులుగా ఆహ్వానించి, వారిని పూర్వ విద్యార్థులు సన్మానించారు. అందరూ సాయంత్రం వరకు ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ ప్రతినిధులు గురు గోవిందా, జి.ఆంజనేయులు, కొణతాల శ్రీనివాసరావు, ఎస్.త్రినాథ్, బొడ్డ సన్యాసిరావు, మార్పు దానయ్య, ఎంఎస్-ఎస్.పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పోర్టు హాస్పిటల్‌ను పరిరక్షించుకుంటాం



దీక్షలో కూర్చున్న పోర్టు కార్మికులు

ప్రజాశక్తి-సీతమ్మధార : అంబేద్కర్ స్ఫూర్తితో పోర్టు హాస్పిటల్‌ను పరిరక్షించుకుంటామని యునైటెడ్ పోర్టు అండ్ డాక్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి కె సత్యనారాయణ అన్నారు. విశాఖపట్నం పోర్టు హాస్పిటల్ ప్రయివేటీకరణ ఆపాలని, పోర్టు సొంత నిధులతోనే అభివృద్ధి చేయాలని డిమాండ్‌చేస్తూ ఆసుపత్రి వద్ద చేపట్టిన రిలే నిరాహారదీక్షలు సోమవారం నాటికి 196వ రోజుకు చేరుకుంది. ఈ శిబిరంలో ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కె.సత్యనారాయణ మాట్లాడుతూ, అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి నేటి పాలకులు తూట్లు పొడుస్తున్నారని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రిజర్వేషన్ కల్పించడానికి, దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడుకోవడానికి ప్రభుత్వ రంగాన్ని నిర్మించాలని అంబేద్కర్ కోరుకున్నారని, కానీ నేడు దానికి భిన్నంగా ప్రభుత్వం రంగానంతటిని కారుచవగ్గా ప్రయివేటు వారికి దారాదత్తం చేస్తున్నారని విమర్శించారు. ఏటా రూ.వందల కోట్ల లాభాలు సంపాదిస్తున్న కార్మికులకు వైద్య సేవలు అందించే హాస్పిటల్‌ను కూడా ప్రయివేటుపరం చేయాలన్న ఆలోచన దుర్మార్గం అన్నారు. ఈ కార్యక్రమంలో జక్కాన సత్యనారాయణ, బి.జగన్, కెఎస్.కుమార్, నాయుడు శంకరరావు, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

ప్రజాశక్తి -ఆనందపురం : సమాజాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ పేర్కొన్నారు. మండలంలోని పెద్దిపాలెం గ్రామంలో గ్రామ కార్యదర్శి ప్రసాద్ ఆధ్వర్యాన సోమవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటిస్తే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. తడి పొడి చెత్తను వేరుచేసి అందించాలని కోరారు. బహిరంగ మలవిసర్జన చేయరాదన్నారు. ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దడానికి అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ విస్తరణాధికారి సత్యనారాయణ, సర్పంచ్ భావిశెట్టి భారతమ్మ, బి.రాజు, ఎంపిటిసి సభ్యులు ఎం.పద్మజ, ఉప్పాడ అప్పారావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

'విశాఖ'లో క్యాంపస్ ఇంటర్వ్యూలు

వేపగుంట : విశాఖ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో స్నీడర్ కంపెనీ ఆధ్వర్యాన క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. 69 మంది విద్యార్థులను స్నీడర్ కంపెనీ ఎంపిక చేసింది. రూ.2.4 లక్షల వార్షిక వేతనంతో వారిని ఎంపికచేసినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను కళాశాల ఛైర్మన్ జి.సత్యనారాయణ, ప్రిన్సిపల్ డాక్టర్ జివి.ప్రదీప్‌వర్మ అభినందించారు.

చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి -గాజువాక : సిబిఐ మాజీ జేడీ వివి లక్ష్మీనారాయణ పిలుపు మేరకు సామాజిక సేవలో భాగంగా జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యాన గాజువాక బీసీ రోడ్డులో చలివేంద్రం ఏర్పాటుచేశారు. ఈ చలివేంద్రాన్ని గాజువాక సిఐ పార్థసారథి ప్రారంభించారు. జేడీ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు అభినందనీయం అని ఆయన పేర్కొన్నారు. ఫౌండేషన్ ఉత్తరాంధ్ర కన్వీనర్ కారుమూడి అను మాట్లాడుతూ, సమాజ సేవలో ఫౌండేషన్ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుజ్జి రావు, తాడి వరలక్ష్మి పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి- వేపగుంట : జివిఎంసి 93వ వార్డు పరిధి కృష్ణానగర్‌లో రూ.33.50 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను స్థానిక కార్పొరేటర్ రాపర్తి కన్నా పరిశీలించారు. హోమియో ఆసుపత్రి, కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను పరిశీలించి కాంట్రాక్టర్‌కు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్ర నాగరాజు, ఎన్.శ్రీను, ఎన్.రాజు, ఎస్.పైడయ్య, రాజన ప్రసాద్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

'ఎచీవర్స్' విద్యార్థులకు సత్కారం

ప్రజాశక్తి-సీతమ్మధార : ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ ఆధ్వర్యాన నిర్వహిస్తున్న ఎచివర్స్ జూనియర్ కాలేజీలో ఉత్తమ ఫలితాలు సాధించిన 40 మందిని గోల్డ్‌మెడల్స్‌తో సోమవారం సత్కరించారు. సంస్థ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రీజనల్ బిజినెస్ సేల్స్ హెడ్ నిశాంత్ మిశ్రా, అసిస్టెంట్ డైరెక్టర్లు వై.లక్ష్మీనారాయణ, ఈశ్వర్‌ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ నీట్, జేఈఈలో ఏటా ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది ఇంటర్ ఫలితాలలో జిల్లా ప్రథమ స్థానంలో 991 మార్కులు సాధించి కొల్లి హంసిక రాష్ట్రంలో టాప్ త్రీగా నిలిచిందని తెలిపారు. ప్రథమ సంవత్సరం ఫలితాలలో 470 మార్కులకుగానూ కప్పల ఉదయ్ 464, సాత్విక్ 463, సారిక 462, నేహాదేవి 430, ధన్విక 427 మార్కులు సాధించారని వివరించారు. కళాశాల 99 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. ద్వితీయ సంవత్సర ఫలితాల్లో కొల్లి హంసిక 991, జయకర్, నాగస్వాతి, సారిక, రోషిణి 984 మార్కులు చొప్పున, హేమలత 983, సంజన 982 మార్కులు సాధించారని తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆకాష్ ఎచీవర్స్ విద్యాసంస్థలకు చెందిన ఫ్యాకల్టీ సభ్యులు జి.సంతోషి, రవికాంతి సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రీజనల్ బిజినెస్ సేల్స్ హెడ్ నిశాంత్ మిశ్రా

వైసిపికి బెహరా భాస్కరరావు రాజీనామా



ప్రజాశక్తి-గోపాలపట్నం : గోపాలపట్నం ప్రాంతానికి చెందిన వైసిపి మండల అధ్యక్షుడు బెహరా భాస్కరరావు పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామాచేశారు. రాజీనామా పత్రాన్ని వైసిపి అధినేత జగన్మోహన్‌రెడ్డికి పంపించారు. తాను వ్యక్తిగత కారణాలతో పార్టీని వీడుతున్నానని, ఇన్నాళ్లు తనకు పార్టీలో సముచిత స్థానం కల్పించి ఆదరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. బెహరా భాస్కరరావు గతంలో కార్పొరేటర్‌గా, జివిఎంసి ఫ్లోర్‌లీడర్‌గా పనిచేశారు. కాంగ్రెస్ గ్రేటర్ విశాఖ అధ్యక్షునిగా పనిచేశారు. అనంతరం వైసిపి చేరారు. కార్యకర్తలు, అభిమానులతో సంప్రదించి ఏ పార్టీలోనికి వెళ్లాలి అనే నిర్ణయం తీసుకుంటానని తెలిపారు.

ప్రజాశక్తి
5
మంగళవారం 15 ఏప్రిల్ 2025

అంబేద్కర్‌కు ఘన నివాళి

సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యాన ఊరూవాడా ఘనంగా బాబాసాహెబ్ జయంతి


అనకాపల్లిలో నివాళులర్పిస్తున్న కోటేశ్వరరావు, ఇతర సిపిఎం నేతలు

సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారతరత్న బాబాసాహెబ్ జయంతిని ఊరూవాడా ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. రాజ్యాంగ పరిరక్షణకు, అంబేద్కర్ ఆశయసాధనకు కృషిచేయాలని నేతలు పిలుపునిచ్చారు.
(ప్రజాశక్తి విలేకర్ల యంత్రాంగం)


మల్కాపురంలో అంబేద్కర్ విగ్రహానికి జగ్గునాయుడు, తదితరుల నివాళి

అనకాపల్లి : స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పార్టీ జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మండల కన్వీనర్ గంటా శ్రీరామ్ అధ్యక్షత జయంతి సభలో కోటేశ్వరరావు మాట్లాడుతూ అంబేద్కర్ సామాజిక న్యాయం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి మనుధర్మ సిద్ధాంతాన్ని ప్రజలపై రుద్దాలని కేంద్ర బిజెపి ప్రభుత్వాలు చూస్తున్నాయని మండిపడ్డారు. రాజ్యాంగ పరిరక్షణకు కులాలకు, మతాలకతీతంగా ఐక్యంగా నిలబడి పోరాడడమే అంబేద్కర్‌కు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు.కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.శంకరరావు, జిల్లా కమిటీ సభ్యులు అల్లు రాజు, బి.ఉమామహేశ్వరరావు, సిపిఎం నాయకులు కె.ఈశ్వరరావు, కె.తెల్లయ్యబాబు, జి.సురేష్, పి.చలపతి, మధు పాల్గొన్నారు.

పరవాడ : మండలంలోని దేశపాత్రునిపాలెం గ్రామంలోనూ, పరవాడ సిఐటియు కార్యాలయంలోనూ అంబేద్కర్ జయంతి నిర్వహించారు. సిఐటియు కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి విఆర్ఎల సంఘం అధ్యక్షులు మునంపాక సంతోష్, రావాడ శంకర్ పూలమాలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ, మాజీ ఉపసర్పంచ్ వి.వి .రమణ, కూటమి నేతలు మచ్చ శివ, వెంకట అప్పారావు, పండు రమేష్, అంబేద్కర్ అసోసియేషన్ నాయకులు. నడుపూరు రమణ. రేబాక. నరేష్, పాల్గొన్నారు

కె..కోటపాడు: స్థానిక సిఐటియు కార్యాలయంలో నాయకులు ఎర్ర దేముడు, నాయనబాబు, ముత్యాల నాయుడు దేవుడుబాబు తదితరులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు.

-సబ్బవరం : స్థానిక దుర్గమాంబ ముఠా కళాసీసంఘ కార్యాలయంలో సిపిఎం మండలకార్యదర్శి ఉప్పాడ సత్యవతి, సంఘ అధ్యక్షులు బర్ల రమణ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు

రాంబిల్లి : రాంబిల్లి నేవీ కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి దేముడు నాయుడు, స్థానిక ఎస్ఐ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు

చోడవరం/చోడవరం రూరల్ : చోడవరం కొత్తూరు జుంక్షన్‌లో సిఐటియు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కోశాధికారి వివి శ్రీనివాసరావు, కార్యదర్శులు ప్రేమ్ చంద్రశేఖర్, గూనూరు వరలక్మి నివాళులర్పించారు. ఆశ యూనియన్ నాయకులు కె. వరలక్మి, లక్మి, నాగిరెడ్డి సత్యనారాయణ, శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

యలమంచిలి : మున్సిపాలిటీ పరిధిలోని సోమలింగపాలెం, యలమంచిలి నెహ్రూనగర్ ప్రాంతాల్లో సిఐటియు ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి సిఐటియు మండలశాఖ కార్యదర్శి సిహెచ్.శివాజీ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు, ఐద్వా జిల్లా అధ్యక్షులు పి.మాణిక్యం, యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లయ్యబాబు, సిఐటియు నాయకులు పిల్లి జానకి, శశికళ పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు లక్ష్మి , పార్వతమ్మ, సుధీర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎంవిపి.కాలనీ : సిఐటియు మద్దిలపాలెం జోన్ కమిటీ ఆధ్వర్యాన పలుచోట్ల జరిగిన కార్యక్రమాల్లో జోన్ అధ్యక్ష, కార్యదర్శులు జెఆర్.నాయుడు, పి.వెంకటరావు, సీనియర్ నాయకులు అనపర్తి అప్పారావు, దండు నాగేశ్వరరావు, కె.కుమారి పాల్గొన్నారు.

మధురవాడ : జివిఎంసి 6వ వార్డు పరిధి లక్ష్మివానిపాలెంలో అంబేద్కర్ విగ్రహానికి సిఐటియు, కెవిపిఎస్ నాయకులు పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్.శేషుబాబు, డి.సూరిబాబు, డి.అప్పలరాజు, సాయి, కె.అర్జునమ్మ, బి.శుభ, తదితరులు పాల్గొన్నారు.

మాధవధార : మాధవధార బిర్లా జంక్షన్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి కెవిపిఎస్ ఆధ్వర్యాన పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కూన వెంకట్రావు, బొట్టా ఈశ్వరమ్మ, ఒ.అప్పారావు, అమ్ములమ్మ, జనార్ధనమ్మ, కె.పార్వతి, పిఎ.భానుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆరిలోవ : రామకృష్ణాపురం గ్రామ సంఘం, మున్సిపల్ యూనియన్ ఆధ్వర్యాన రామకృష్ణాపురంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్, నాయకులు పి.శంకర్రావు, సిఐ.నాయుడు, ఆదినారాయణ, ప్రసాద రావు, కాకర గోవిందు, వంకర బాబూరావు పాల్గొన్నారు.

గాజువాక : జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ గాజువాక జోన్ కమిటీ ఆధ్వర్యాన గాజువాక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న పార్కులోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గాజువాక జోన్ కార్యదర్శి ఎం.రాంబాబు, నాయకులు గొలగాని అప్పారావు, గొల్ల రాము, నక్క నాగరాజు, సూరిబాబు, మీనాక్షి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

షీలానగర్‌లో అంబేద్కర్ చిత్రపటానికి ఐద్వా ఆధ్వర్యాన పూలమాల వేసి నివాళుర్పించారు. ఈ ఐద్వా నాయకులు వై.సత్యవతి పాల్గొన్నారు.

జివిఎంసి 68వ వార్డు పరిధి అక్కిరెడ్డిపాలెంలో కెవిపిఎస్ ఆధ్వర్యాన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు సరోజినీ నాయుడు, ఇమానుయేల్, బంగారి, ఎ.లోకేశ్వరరావు, బంగారునాయుడు పాల్గొన్నారు.


పెందుర్తి : పెందుర్తి ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం గోపాలపట్నం జోన్ కమిటీ ఆధ్వర్యాన పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జోన్ కార్యదర్శి బి.జగన్, నాయకులు బి.వెంకట్రావు, కె.అప్పలనాయుడు, ప్రభుదేవా, ఈశ్వరరావు అన్నపూర్ణ పాల్గొన్నారు.

ములగాడ : జివిఎంసి 63వ వార్డు పరిధి కాకరలోవలో కెవిపిఎస్ మల్కాపురం జోన్ కమిటీ ఆధ్వర్యాన బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ క్రాంతినగర్, త్రినాథపురం మీదుగా అల్లూరి సీతారామరాజు కాలనీకి చేరుకుంది. అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ కాలనీ, జనతా కాలనీ, బాపూజీ కాలనీ, ప్రకాష్ నగర్ ఏడుగుళ్ల వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముందుగా చింతలోవలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా భారతదేశంలో సమానత్వం, సౌభ్రాతృత్వం, లౌకికవాదం దళిత బడుగు బలహీన వర్గాల హక్కులను కాపాడుతోందన్నారు. నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని రద్దుచేసి, కలిసిమెలిసి ఉన్న ప్రజలను విడదీసేందుకు మతోన్మాదాన్ని రెచ్చగొడుతోందని విమర్శించారు. ప్రజలకు కార్మికులకు మేలు చేసే చట్టాలను రద్దు చేయడానికి పూనుకుంటుందన్నారు. ఈ దుర్మార్గపు విధానాలకు ప్రజలంతా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కె.పెంటారావు, పి.పైడిరాజు, పిసిని రామారావు, ఉరుకూటి బాబురావు, బి.జగ్గునాయుడు, ఎల్.కృష్ణ, గణేష్ పాల్గొన్నారు

గోపాలపట్నం : జివిఎంసి 89వ వార్డు పరిధి ఎస్‌సి కాలనీలో ఐద్వా నాయకులు ఎస్.విజయలక్ష్మి ఆధ్వర్యాన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు కొత్తలంక పోలీపిల్లిమ్మ, గంపల అప్పారావు పాల్గొన్నారు.

కొమ్మాది : కొమ్మాది ఎస్‌సి కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి ఐద్వా ఆధ్వర్యాన కాలనీ వాసులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా, సిఐటియు నాయకులు కె.పుష్ప, ఎం.ఆదిలక్ష్మి, ఎస్.అప్పలనరసమ్మ, పైడమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్:రాజ్యాంగాన్ని కాపాడు కోవమే అంబేద్కర్‌కు అందించే ఘనమైన నివాళి అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు అన్నారు. సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అబీద్ సెంటర్‌లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం అడిగర్ల రాజు మాట్లాడుతూ, ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి ప్రైవేటు ఏజెన్సీలకు ప్రభుత్వాలు అప్పగిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు, ఎల్.గౌరి, కెవి.సూర్యప్రభ, డి.శివ, కె.రామకృష్ణ, అప్పారావు పాల్గొన్నారు.


చోడవరంలో


పెందుర్తిలో..


నర్సీపట్నంలో...

జెఇఇ మెయిన్స్‌లో నవ్యశ్రీ సత్తా


నవ్యశ్రీ

ప్రజాశక్తి -అచ్యుతాపురం : మండలంలో దుప్పుతూరు గ్రామానికి చెందిన కె.నవ్యశ్రీ జెఇఇ మెయిన్స్‌లో సత్తా చాటింది. 98.38శాతం మార్కులు సాధించింది. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాలలో 989 మార్కులు సాధించింది. నవ్య శ్రీ విశాఖలో శ్రీవిశ్వ జూనియర్ కాలేజ్ లో చదివింది. నవ్యశ్రీ ప్రతిభపై ఆమె తండ్రి మాజీ సైనికుడు కన్నం నాగచిరంజీవి తల్లి జానకి ఆనందం వ్యక్తం చేశారు. ఇంటర్, జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో మంచి మార్కులు సాధించిన నవ్యశ్రీని గ్రామ సర్పంచ్ దేశం శంకరరావు ,గ్రామస్తులు అభినందించారు.

ఇంటర్‌లో జిల్లా టాపర్‌కు అభినందన


సుప్రియను అభినందిస్తున్న ఎమ్మెల్యే సుందరపు

ప్రజాశక్తి -అచ్యుతాపురం : ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర ఫలితాలలో 988 మార్కులతో అనకాపల్లి జిల్లాలో ప్రథమ స్థానం సాధించిన పి సుప్రియను సోమవారం అచ్యుతాపురం కైట్స్ కళాశాల ఆవరణలో ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ అభినందించారు. సుప్రియకు పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్పొరేట్ కళాశాలలకు దీటుగా అచ్యుతాపురంలో కైట్స్ కళాశాలలో చదివి జిల్లా టాపర్‌గా నిలవడం అభినందనీయమని, కాలేజీతోపాటు ఈప్రాంతానికి తల్లిదండ్రులకు, నియోజకవర్గానికి సుప్రియ మంచి పేరు తీసుకువచ్చారన్నారు కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ రెడ్డి చిరంజీవి, రెడ్డి గణేష్, అడిగారుల శంకర్రావు, వెల్లూరు ప్రసాద్, అధ్యాపకులను ఎమ్మెల్యే అభినందించారు.

'సెయింట్ జాన్స్' విద్యార్థుల ప్రతిభ


ఒలింపియాడ్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులతో అధ్యాపకులు

ప్రజాశక్తి -కశింకోట: ఇటీవల సైన్స్ ఒలింపియాడ్స్ ఫౌండేషన్ నిర్వహించిన మ్యాథ్స్ ఒలింపియాడ్, కంప్యూటర్స్ ఒలింపియాడ్‌లో స్థానిక సెయింట్ జాన్స్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పాఠశాల రెండో తరగతి విద్యార్థిని జి. మోక్షజ్ఞ డిస్టింక్షన్‌తో బంగారు పతకాన్ని, మరో 12 మంది విద్యార్థులు బంగారు పతకాలను సాధించారు. ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన విద్యార్థులను స్కూల్ కరెస్పాండెంట్ బత్తుల అనురాధ సోమవారం అభినందించారు. ఇటువంటి పరీక్షల ద్వారా విద్యార్థులలో దృఢ సంకల్పం, ఆత్మవిశ్వాసం, జ్ఞానాభివృద్ధి కలుగుతుందన్నారు. విద్యార్థులను ప్రోత్సహించిన తల్లిదండ్రులను అభినందించా కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ రూపానంది, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా మరిడిమాంబ విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి- కె.కోటపాడు : మండలంలోని ఆర్లి గ్రామంలో మరిడిమాంబ విగ్రహ ప్రతిష్ట సోమవారం వైభవంగా నిర్వహించారు. గ్రామప్రజల సహకారంతో నూతనంగా నిర్మించిన ఆలయంలో మూడు రోజుల పూజలు అనంతరం అమ్మవారిని ప్రతిష్టించారు. భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, రాష్ట్ర కొప్పల వెలమ సంక్షేమ చైర్మన్ పివి.జి కుమార్ అమ్మవారిని దర్శించుకున్నారు మధ్యాహ్నం అన్న సమారాధన ఏర్పాటు చేశారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే రాజు

ప్రజాశక్తి- బుచ్చయ్యపేట : మండలంలోని పలు గ్రామాలకు చెందిన అనారోగ్య, ప్రమాద, బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైనాఆర్థికసాయం చెక్కులను చోడవరం శాసనసభ్యులు కెఎస్ఎన్ ఎస్ రాజు సోమవారం అందజేశారు.. బుచ్చయ్యపేట, దిబిడి, తదితర గ్రామాలకు చెందిన బాధితులకు అందజేశారు. కార్యక్రమములో విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గోకివాడ కోటేశ్వరరావు, దొంకిన అప్పలనాయుడు, దొడ్డి కిషోర్, గొన్నబత్తుల శ్రీనివాసరావు, వియ్యపు రామారావు పాల్గొన్నారు.

నూకాంబికను దర్శించుకున్న కలెక్టర్



కలెక్టర్, ఆర్‌డిఓలను సత్కరిస్తున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి -అనకాపల్లి : ఉత్తరాంధ్ర ఇలవేల్పు గవరపాలెం నూకాంబిక అమ్మవారిని సోమవారం జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ఆర్డీవో ఆయేషా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి తీర్థ ప్రసాదంతో పాటు అమ్మవారి చిత్రపటాన్ని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ,ఉత్సవ కమిటీ చైర్మన్ పీలా నాగ శ్రీను (గొల్ల బాబు) అందజేశారు. ముందుగా ఆలయ మర్యాదలు, పూర్ణకుంభంతో కలెక్టర్, ఆర్‌డిఒలకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ ఆలయ ఈవో వెంపలి రాంబాబు, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్లసురేంద్ర, ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్,దాడి రవికుమార్,పొలిమేర ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాంగ్రెస్ రాజారావు,మజ్జి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్,వడ్డాది మంగ,కోనేటి సూర్యలక్ష్మి, ఎర్రవరపు లక్ష్మి దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

యూకలిప్టస్ తోట దగ్ధం

-రూ.5 లక్షల ఆస్తి నష్టం



అగ్నికి కాలిపోయిన యూకలిప్టస్ తోట

ప్రజాశక్తి -అచ్యుతాపురం : మండలంలోని మడుతురు గ్రామంలో సోమవారం సంభవించిన అగ్ని ప్రమాదంలో మోటూరు త్రినాథస్వామికి చెందిన ఎకరన్నర విస్తీర్ణంలో యూకలిప్టస్ తోట కాలిపోయింది. సోమవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి నాలుగు గంటల వరకు మంటలు చెలరేగి, తోటలోని మొక్కలన్నింటికీ వ్యాపించాయని విషయం తెలిసి అక్కడకు చేరుకున్నా మంటలను అదుపుచేయలేపోయామని బాధితులు లబోదిబోమంటున్నారు. ప్రమాదంలో రూ. 5 లక్షల విలువచేసే యూకలిప్టస్ తోట దగ్ధమైనట్లు రైతు బోరున విలపిస్తున్నాడు. ప్రమాద సంఘటన విషయం తెలిసిన వెంటనే ఎలమంచిలికి చెందిన అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు.

రసాభాసగా రావాడ గ్రామసభ

- ప్రతిపాదించిన అభివృద్ధి పనుల్లో జాప్యంపై పలువురి నిలదీత
- రోడ్డు నిర్మాణం చేపట్టలేదని నిరసన
- వైస్ ఎంపిపి ప్రొటోకాల్ వివాదం



గ్రామసభలో మాట్లాడుతున్న సర్పంచ్

ప్రజాశక్తి-పరవాడ :.అంబేద్కర్ జయంతి సందర్భంగా రావాడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మోటూరి సన్యాసినాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభ రసాభాసగా మారింది. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపిడిఒ ధర్మారావు గ్రామసభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా గడచిన మూడునెలల వ్యవధిలో జరిగిన అభివృద్ధి పనులు, పంచాయతీ సిబ్బంది జీతభత్యాలు చెల్లింపులు, నిర్వహణ ఖర్చులకు తదితర వివరాలను పంచాయతీ కార్యదర్శి అనురాధ సభలో చదివి వినిపించారు. గ్రామ పంచాయతీలో సాధరణ నిధులు రూ. 70లక్షలు ఇతర నిధులు రూ.20లక్షలు నిల్వలు ఉన్నట్లు, ఎన్‌టిపిసి నుంచి రూ.1.10కోట్ల సిఎస్ఆర్ నిధులు రానున్నట్లు తెలిపారు. పంచాయతీ అభివృద్ధి, గ్రామాల్లో పనుల రూపకల్పన, ప్రణాళికలు తదితర అంశాలపై సభలో వివరించారు. ఈ సందర్భంగా గతంలో చేసిన ప్రణాళికలు, మంజూరైన రోడ్లు ఎందుకు వేయలేదని స్థానికులు పలువురు ప్రశ్నించారు. దీనికి సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు సమాధానం ఇస్తూ, సాంకేతిక సమస్యతో మార్చి నెల చివరి దశలో చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో కాంట్రాక్టర్లు కొత్త పనులు చేయడానికి ముందుకు రావడం లేదన్నారు. పరిపాలన అనుమతులున్న అన్నీ అభివృద్ధి పనులను త్వరలో ప్రారంభిస్తామన్నారు.కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు, టిడిపి మండలపార్టీ అధ్యక్షులు వియ్యపు చిన్న, వైసిపి మండల పార్టీ అధ్యక్షులు కోనరామారావు, మాజీ వార్డు మెంబర్లు, సచివాలయం సిబ్బంది, పంచాయతీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

ప్రోటోకాల్ పాటించ లేదు : వైస్ ఎంపిపి

ఎంపిడిఒ ధర్మారావు పాల్గొన్న గ్రామసభలో, ఇంజనీర్ అసిస్టెంట్ శిరీషా మాట్లాడుతున్న సమయంలో వైస్.ఎంపిపి బంధం నాగేశ్వరరావు తన పేరు ఎక్కడా ప్రస్తావించకపోవడతో సభ జరుగుతుండగా మధ్యలోనే వైసిపి నేతలతో కలిసి అక్కడినుండి వెళ్లిపోయారు దీనిపై వైస్.ఎంపిపిను వివరణ కోరగా సభ జరిగిన దగ్గర నుండి అధికారులు ప్రోటోకాల్ పాటించలేదన్నారు. విపక్ష ప్రజాప్రతినిధులను పట్టించుకోకపోవడంతో సభ నుండి వెళ్లిపోయినట్లు ప్రజాశక్తి తెలిపారు.

ఎమ్మెల్యే సహకారంతో సమస్యల పరిష్కారం



గ్రామసభలో మాట్లాడుతున్న సర్పంచ్

ప్రజాశక్తి -వడ్డాది : గ్రామసభలో తీర్మానించిన సమస్యలను ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు దృష్టికి తీసుకువెళ్లి వచ్చే గాంధీ జయంతి గ్రామసభ నాటికి పరిష్కారమయ్యేలా కృషి చేస్తామని కూటమి నాయకులు హామీ ఇచ్చారు. సోమవారం బంగారు మెట్ట, ఎల్‌బి.అగ్రహారం, వడ్డాదిలో గ్రామ సభలు నిర్వహించారు .ఈ సందర్భంగా పలు సమస్యలను అధికారుల దృష్టికి గ్రామపెద్దలు, ప్రజలు తీసుకువెళ్లారు.జల్‌జీవన్ మిషన్ పనులు చేపట్టి తాగునీటిని అందించాలని, అంగన్వాడి భవనాలు, డ్రైనేజీలు నిర్మాణం చేపట్టాలని కోరారు. 1,2 సచివాలయాలలో సిబ్బంది కొరత ఉందని సచివాలయ ఉద్యోగులు తెలిపారు. ఒకటో సచివాలయంలో నలుగురు, రెండో సచివాయంలో ముగ్గురు సిబ్బంది ఖాళీలున్నాయని, కొంతమంది డిప్యుటేషన్‌పై వెళ్ళిపోయారన్నారు.తమపై పని ఒత్తిడిఉందన్నారు. ముఖ్యంగా వెల్ఫేర్ అసిస్టెంట్ లేకపోవడం వలన ప్రజలకు సేవలు అందించడంలో ఇబ్బంది ఎదురవుతుందన్నారు. దీనిపై టౌన్ టిడిపి అధ్యక్షుడు దొండా నరేష్ స్పందిస్తూ సిబ్బంది కొరతను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామన్నారు. డిసిసి ఉపాధ్యక్షుడు సయ్యపు రెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామసభలు మొక్కుబడిగా నిర్వహిస్తున్నారు. సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. ఉప సర్పంచ్ దాడి సూర్యనాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ దొండా నారాయణ మూర్తి. సర్పంచులు కోరుకొండ కామలక్ష్మి ముల్లి శ్రీను మెరుగు బాబురవు, ఎంపిటిసి ఎల్లపు జగ్గారావు దొండ శ్రీను సాయం శేషు, తమరాన దాసు ఎంపిటిసి ఇంటి అప్పారావు, ఇజ లోవ రాజు, గ్రామ పెద్దలు దొండా నరేష్,కోరుకొండ సూరి అప్పారావు, దాడి గోవింద, పెదగోవింద, దొండా సాయి, ఎస్.చిన్న వెంకయ్య దొర, దొండా నానాజీ,వార్డు సభ్యులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో రబీ వరి కోతలు



వరి చేను కోస్తున్న మహిళలు

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : రబీ సాగు లో భాగంగా మండలంలో పలు గ్రామాల్లో వేసిన వరి చేను కోతలు ముమ్మరంగా జరుగుతున్నాయి. మండలంలోని వడ్డాది చిన్నప్పన్నపాలెం, పోలేపల్లి మంగళాపురం విజయరామరాజుపేట దిబ్బిడి బుచ్చయ్యపేట తదితర గ్రామాల్లో సాగునీటి అవకాశాలు ఉన్న రైతులు వరి నాట్లు వేశారు. పంట పండడంతో చేను కోసి, కుప్పలుగా పెడుతున్నారు.

హక్కులు, బాధ్యతలను గుర్తెరిగి మెలగాలి

ప్రజాశక్తి- సబ్బవరం : రాజ్యాంగం కల్పించిన హక్కులను వినియోగించుకుంటూ, బాధ్యతతో మెలగాలని ఏపి హైకోర్ట్ రిజిస్ట్రార్ అడ్మిన్ వివిఎస్ఎస్ శ్రీనివాస శర్మ సూచించారు. దామోదరం సంజీవయ్య లా వర్సిటీలో అంబేద్కర్ జయంతి సందర్భంగా భీమవరం జిల్లా జడ్జి బి. లక్ష్మీనారాయణతో కలిసి, అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస శర్మ మాట్లాడుతూ దేశ సామాజిక, ఆర్థిక రాజకీయ సమానతను రాజ్యాంగంలో పొందుపరచి, సుస్థిరమైన దిశలో పురోగతి సాధించేందుకు కావలసిన లక్ష్యాలను అంబేద్కర్ రూపొందించారన్నారు. న్యాయమూర్తి బి లక్ష్మినారాయణ మాట్లాడుతూ అంబేద్కర్ చరిత్రను నేటి విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని ఎదగాలని సూచించారు. వర్సిటీ విసి డి. సూర్య ప్రకాశరావు, ఇన్‌చార్జి రిజిస్ట్రార్ డాక్టర్ విశ్వచంద్రనాథ్ మాదాసు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చిత్రలేఖనం పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - చోడవరం : ఆల్ ఇండియా యూత్, చిల్డ్రన్ ఆర్ట్ కాంపిటేషన్ కమ్ ఎగ్జిబిషన్ 12వ వార్షికోత్సవం సందర్భంగా, డ్రీమ్ యూత్ చిల్డ్రన్ క్రియేటివిటీ సంస్థ విజయవాడ ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో చోడవరం చిత్రకళా నిలయం వ్యవస్థాపకుడు బోడ్డేటి.సూర్యనారాయణ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న, పలువురు విద్యార్థులు మంచి ప్రతిభను చూపి పతకాలను సాధించారు. మాడుగుల ఎంపిపి స్కూల్‌కు చెందిన పుట్టా.రోహిత్ గోల్డ్ మెడల్ సాధించాడు.

అలాగే చోడవరం మండలం, లక్ష్మీపురం జిల్లా పరిషత్ పాఠశాల కు చెందిన కె.చైతన్య, చోడవరం సూర్య మహతి స్కూల్‌కు చెందిన బోడేటి.స్వజిత్ గోల్డ్ మెడల్ సాధించారు. వీరితో పాటు జి.వర్షిణి, జె.అఖిల్, కె.దివ్య, ఓ.శ్యామ్ సుందర్ సిల్వర్ మెడల్స్ సాధించారు. ఈసందర్భంగా చిత్రకళా నిలయం వ్యవస్థాపకుడు బోడ్డేటి. సూర్యనారాయణను చోడవరం ప్రేమ సమాజం సభ్యులు, ఫోరం ఫర్ బెటర్ చోడవరం ఆర్ట్స్ సంస్థ సభ్యులు అభినందించారు. చోడవరం గ్రామంలో పలువురు పెద్దలు, గ్రామస్థులు సూర్యనారాయణతోపాటు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

'ప్రగడ'కు కూటమి నేతల పరామర్శ



నాగేశ్వరరావును పరామర్శిస్తున్న ఎమ్మెల్యే సుందరపు, తదితరులు

ప్రజాశక్తి -అచ్యుతాపురం : దీర్ఘకాలికంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఎపి రహదారులు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావును అచ్యుతాపురంలోని అతని నివాసంలో సోమవారం ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్‌తోపాటు పలువురు కూటమి నాయకులు పరామర్శ చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్ బిజెపి ఎలమంచిలి నియోజకవర్గ కన్వీనర్ రాజన సన్యాసినాయుడు, మాజీ జెడ్పిటిసి సభ్యుడు జనపరెడ్డి శ్రీనివాసరావు, టిడిపి మండల శాఖ అధ్యక్షుడు జె నర్సింగ్ రావు, జనసేన మండల శాఖ అధ్యక్షుడు బి రాందాస్, కొరుపోలు చిన్నారావు, కూని శెట్టి రమణ, గుర్రం గోవింద పాల్గొన్నారు.

అతిథులకు సత్కారం



గంగాధర శాస్త్రి, తదితరులను సత్కరిస్తున్న ఉత్సవ కమిటీ

ప్రజాశక్తి-అనకాపల్లి : నూకంబిక అమ్మవారి రాష్ట్ర పండుగలో భాగంగా ఆదివారం స్థానిక మున్సిపల్ స్టేడియంలో డాక్టర్ ఎల్‌వి.గంగాధర్ శాస్త్రి ఆధ్యాత్మిక ప్రసంగం పలువురిని ఆకట్టుకుంది. వ్యాపార ఆధ్యాత్మికవేత్త కాంగ్రెస్ శ్రీరామ్ ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ స్టేడియంలో భగవద్గీత ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గీ డాక్టర్ ఎల్వి గంగాధర్ శాస్త్రి, సంతోష్ కుమార్ ఘనాపాటి, ఆమోఘ దేవ్ పతి, ఆంధ్ర నాట్య కళాకారిణి టీవీఎస్ శుభ రాజేశ్వరి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ,, బండారు సత్యనారాయణ మూర్తి, అనకాపల్లి జనసేన ఇంచార్జ్ భీమరశెట్టి రాంకీ, నూకాంబిక దేవస్థాన చైర్మన్ పీలా నాగ శ్రీను (గొల్లబాబు) పాల్గొన్నారు. సంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

టిడిపి సభ్యత్వ కార్డుల పంపిణీ

ప్రజాశక్తి- సబ్బవరం: మండలంలోని అంతకాపల్లి పంచాయతీ కేంద్రంలో సోమవారం టిడిపి సభ్యత్వ కార్డులను ఆ పార్టీ మండలి అధ్యక్షుడు మిడతాడ మహాలక్ష్మి నాయుడు పంపిణీ చేశారు. మిడతాడ ఈశ్వరరావు, బొకం ఎర్రినాయుడు, లాలం ప్రకాష్, బొకం శ్రీను, వెన్నల స్వామి. నీటిపల్లి సమాయేలు, సమ్మంగి శంకర్, సమ్మంగి కృష్ణ, గొర్లె సన్యాసినాయుడు, సిరికినాయుడు పాల్గొన్నారు.



నక్కపల్లిలో నివాళి అర్పిస్తున్న హోంమంత్రి అనిత

మహనీయుడు.. అంబేద్కర్

ప్రజాశక్తి-యంత్రాంగం

డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కొత్తకోట:బాబా సాహెబ్ డాక్టర్ అంబేద్కర్ 134వ జయంతోత్సవం రావికమతం మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు కొత్తకోట లో స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల సమీపంలో అంబేద్కర్ విగ్రహానికి చోడవరం ఎమ్మెల్యే రాజు, నియోజకవర్గం టిడిపి మహిళా అధ్యక్షురాలు కోట నీలవేణి, సర్పంచ్ కోన లోవరాజు నివాళులు అర్పించారు.అంబేద్కర్ విగ్రహానికి మల్లేటి రాజు, బుల్లిబాబు, అప్పారావు, .దొండపూడి లో గ్రామ సర్పంచ్ రాజులమ్మ, త్రిబుల్ ఎస్ సంస్థ గోవిందరావు అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేశారు..

నర్సీపట్నం రూరల్:మండలంలోని వేములపూడిలో అంబేద్కర్ విగ్రహానికి సర్పంచ్ నక్కపల్లి నూకాలమ్మ, పంచాయతీ సెక్రటరీ నివాళి అర్పించారు.

రావికమతం:మండలంలో రావికమతం, కొత్తకోట, మేడివాడ, గర్నికం, చినపాచిల అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆశ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రపు సత్యవతి రావికమతం ఎస్సీ కాలనీ, కవకుంట గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ దాసరి సూర్యకుమారి, పంచాయతీ కార్యదర్శి రాజబాబు నివాళులర్పించారు.

నాతవరం: మండలంలో చమ్మచింత గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతిని నిర్వహించారు.

నక్కపల్లి:నక్కపల్లి ఎస్సీ కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి హెూం మంత్రి వంగలపూడి అనిత పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద జడ్పీటీసీ సభ్యురాలు గోసల కాసులమ్మ, తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, వైసిపి నేత వీసం రామకృష్ణ నివాళులర్పించారు.

నర్సీపట్నం టౌన్:అంబేద్కర్ ఆశయ సాధకు కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ అన్నారు. పాత బయపురెడ్డిపాలెం లో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. కౌన్సిలర్ చింతకాయల రాజేష్ పాల్గొన్నారు.

రోలుగుంట:తహశీల్దార్ కార్యాలయంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రామమూర్తి నివాళులర్పించారు.

మాడుగుల :అంబేద్కర్ కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఎస్సీ ఎస్ సెల్ మొనాటరింగ్ కమిటీ సభ్యులు మరువాడ ఈశ్వరరావు , మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు పాల్గొన్నారు.

అనకాపల్లి :స్థానికగా నెహ్రూ చౌక్ జంక్షన్‌లో అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ, బండారు సత్యనారాయణ మూర్తి, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ సురేంద్ర, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పి తుహిన్ సిన్హా నివాళులు అర్పించారు. అనకాపల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు ఎంజెవిఎన్ కుమార్ న్యాయవాదులు పరదేశి, వెంకటరావు నివాళులర్పించారు. గాంధీ మార్కెట్ కాయగూరల బజారులో అనకాపల్లి రిక్షా కార్మికుల సంక్షేమ సంఘం కన్వీనర్ మాణిక్యాలరావు నివాళులర్పించారు.

అనకాపల్లి రూరల్ : 80వ వార్డు అంబేద్కర్ నగర్‌లో అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్ పూలమాల వేసి నివాళులర్పించారు. జగన్, బోడి వెంకటరావు, పిళ్ళా తారకేష్ పాల్గొన్నారు

సబ్బవరం: స్థానిక సాయినగర్ కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

చోడవరం : స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు అంబేద్కర్‌కు నివాళులర్పించారు. గోవాడ సుగర్ ఫ్యాక్టరీ వద్ద , వాకర్స్ క్లబ్, ప్రేమ సమాజం, అంబేద్కర్ భవన్‌లో నిర్వహించారు.

వడ్డాది : బంగారు మెట్ట, ఎల్‌బిపి అగ్రహారం .వడ్డాది ఎస్సీ కాలనీ,రెల్లి వీధి,అరుంధతి కాలనీలలో. అంబేద్కర్ విగ్రహాలకు ఎమ్మెల్యే కెఎస్ఎన్.రాజు, స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, జడ్పిటిసి దొండా రాంబాబు నివాళులు అర్పించారు.

అచ్యుతాపురం : దుప్పుతూరులో పేదలకు ఎపి రహదారులు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు దుస్తులు పంపిణీ చేశారు.గ్రామ సర్పంచ్ దేశం శెట్టి శంకర్రావు, ఎల్లయ్య నాయుడు పాల్గొన్నారు.

కె. కోటపాడు : కె. కోటపాడు రెల్లి పేటలో మంచినీటి కోనేరు వద్ద అంబేద్కర్ విగ్రహానికి సర్పంచ్ ఎర్రంశెట్టి భవాని, బిజెపి మండల అధ్యక్షురాలు పైల అమ్మాజీ, డోకల నరసింహమూర్తి, పూలమాలలు వేసి నివాళులర్పించారు.రెల్లి యువత ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక అయ్యన్న కళాశాలలో కళాశాల కరస్పాండెంట్ షేక్ ఖాసిం, చౌడువాడ శాఖా గ్రంధాలయం లైబ్రేరియన్ పద్మావతి నివాళులర్పించారు..

పరవాడ : ముత్యాలమ్మ పాలెం పంచాయతీ, సమ్మంగి పాలెం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి కూటమి నాయకులు అర్జిల్లి అప్పలరాజు, మూస రామకృష్ణ, చింతకాయల రవి, సమ్మంగి అప్పారావు, తదితరులు నివాళులర్పించారు.

సబ్బవరం : స్థానిక సాయినగర్ ఎస్సి కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్, ఎంపీపీ బోకం సూర్యకుమారి, వైసిపి నాయకులు గండి రవికుమార్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మొగలిపురంలో వైసిపినేత గండి రవికుమార్. అంతకాపల్లి గ్రామంలో మండల టిడిపి అధ్యక్షుడు మిడతాడ మహాలక్ష్మి నాయుడు,. ఆరిపాకలో వైసిపి యువజన విభాగం మాజీ అధ్యక్షుడు పాలిసెట్టి సురేష్ రాజు, నివాళులర్పించారు.

బుచ్చయ్యపేట : బుచ్చయ్యపేట రాజాం తురకలపూడి చింతపాక తదితర గ్రామాల్లోనూ, చింతపాకలో అంబేద్కర్ విగ్రహానికి సర్పంచ్ గొలజాన శ్రీను నివాళులర్పించారు.

అచ్యుతాపురం :అచ్యుతాపురంలో అంబేద్కర్ విగ్రహానికి ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ అచ్యుతాపురంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ రాము, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు తెలిపారు.

మునగపాక: స్థానిక సంత బయలులో అంబేద్కర్ విగ్రహాలకు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ, అంబేద్కర్ కాలనీలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్, పంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ దిమ్మల అప్పారావు వేసి నివాళులు అర్పించారు.

రాంబిల్లి :. రాంబిల్లి మండల కేంద్రంలో రెల్లి సంఘాలు, అల్లూరి ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో పప్పల నూకన్న దొర, భూపతి అప్పారావు పాల్గొన్నారు.

దేవరాపల్లి: స్థానికనాలుగు రోడ్ల కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, రాష్ట్ర కొప్పల వేల కార్పొరేషన్ చైర్మన్ పివిజి కుమార్, మాజీ ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు దేవరాపల్లి యూత్ సంఘం ఆధ్వర్యంలోఅంబేద్కర్ కాలనీ నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు ఊరేగింపు నిర్వహించారు.. కేక్ కట్ చేశారు..

వేచలం గ్రామంలో మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు, ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మి అంబేద్కర్‌కు నివాళులర్పించారు.

ఎంవిపి.కాలనీ : విశాఖపట్నం పోర్ట్ అథారిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కాన్వెంట్ జంక్షన్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పోర్టు చైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు పూలమాల వేసి ఘన నివాళ్లర్పించారు. పోర్టు ఎస్సీ, ఎస్టీ ఆఫీసర్స్ అసోసియేషన్, ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోర్టు డిప్యూటీ చైర్మన్ దుర్గేశ్ కుమార్ దూబే, ప్రధాన విజిలెన్స్ అధికారి స్వామి, అసోసియేషన్ల నేతలు పాల్గొన్నారు.

జివిఎంసి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జివిఎంసి అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి, పోలీస్ కమిషనరేట్‌లో జరిగిన కార్యక్రమంలో సిపి శంఖబ్రాత బాగ్చీ, డిసిఐ ఆధ్వర్యాన జరిగిన కార్యక్రమంలో డిసిఐ ఎమ్‌డి, సిఇఒ (ఎ/సి) దుర్గేష్ కుమార్ దూబే, పాల్గొన్నారు. డిసిఐ కార్పొరేట్ కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. విఎంఆర్‌డిఎ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కమిషనర్ విశ్వనాథన్, ప్రధాన గణాంకాధికారి హరిప్రసాద్ పాల్గొన్నారు. ఇగ్నో ప్రాంతీయ కేంద్రంలో అంబేద్కర్‌కు వర్సిటీ సీనియర్ ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ గోనిపాటి ధర్మారావు, ఉపసంచాలకులు కృష్ణారావు నివాళ్లర్పించారు. వైసిపి కార్యాలయంలో బోని శివరామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో రాజ్యసభ సభ్యులు గొల్ల బాబూరావు, ఎమ్మెల్సీలు పి.రవీంద్ర బాబు, వరుదు కల్యాణి పాల్గొన్నారు. పేదలకు దుస్తులు పంపిణీ చేశారు.

విశాఖ కలెక్టరేట్ : ఎల్ఐసి కార్యాలయ దరి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి తెలుగు శక్తి అధ్యక్షులు బివి.రామ్ నివాళ్లర్పించారు. వేగి రాధాకృష్ణ, బి.ధన్వి. వానపల్లి గాయత్రీ ఫణి కుమారి పాల్గొన్నారు. జిల్లా ప్రజా పరిషత్ సిఇఒ ఛాంబర్స్‌లో జరిగిన కార్యక్రమంలో జెడ్‌పి డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.రాజకుమార్ మాట్లాడారు. ఎల్ఐసి దరి అంబేద్కర్ విగ్రహానికి సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి.సత్యనారాయణమూర్తి, జిల్లా కార్యదర్శి మరుపిళ్ల పైడిరాజు ఘన నివాళ్లర్పించారు. విశాఖ జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ పాల్గొని మాట్లాడారు. విఎంఆర్‌డిఎ కమిషనర్ కెఎస్.విశ్వనాథన్, దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, ఎమ్మెల్సీ చిరంజీవిరావు పాల్గొన్నారు.

మధురవాడ : జివిఎంసి 5వ వార్డు పరిధి పరదేశిపాలెంలో అంబేద్కర్ విగ్రహానికి టిడిపి ఆధ్వర్యాన, మధురవాడ జోనల్ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యాన పూలమాలలు వేసి నివాళులర్పించారు.

గీతం స్కూల్ ఆఫ్ లా ప్రాంగణంలోని అంబేద్కర్ విగ్రహానికి డైరెక్టర్ డాక్టర్ సిహెచ్.లక్ష్మణరావు పూలమాల వేసి నివాళులర్పించారు.

పెందుర్తి : జివిఎంసి 88వ వార్డు పరిధి నరవ గ్రామంలో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. వి.గణేష్ ఆధ్వర్యాన విద్యార్థులకు పుస్తకాలు, పెన్సిళ్లు అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గల్లా శ్రీనివాసరావు గంతకూర్ శివ, సత్యం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చినముషిడివాడ జోగులాంబ బస్ స్టాప్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యాన పూలమాల వేసి నివాళులర్పించారు.

ఆనందపురం : వేములవలస జంక్షన్‌లోని అంబేద్కర్ విగ్రహానికి వైసిపి ఆధ్వర్యాన పూలమాల వేసి నివాళులర్పించారు.

పెద్దిపాలెంలో ఉప్పాడ అప్పారావు ఆధ్వర్యాన జయంతిని నిర్వహించారు.

కరాస: నేవల్ సైన్స్ అండ్ టెక్నలాజికల్ లేబొరేటరీ (ఎన్ఎస్‌టిఎల్)లోని ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్‌లో అంబేద్కర్ చిత్రపటానికి నేవల్ సిస్టం అండ్ మెటీరియల్స్ డైరెక్టర్ జనరల్ ఆర్‌వి.హరప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ, బాల జవహర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఎన్ఎస్‌టిఎల్ డైరెక్టర్ అబ్రహం వర్గీస్ మాట్లాడుతూ, అంబేద్కర్ రాసిన పుస్తకాలను అందరూ చదవాలని సూచించారు. గౌరవ అతిథి ఎంవిఎస్.శర్మ మాట్లాడుతూ తల్లిదండ్రులందరూ పుస్తక పఠనాన్ని తమ పిల్లలకు రోజువారీ అలవాటుగా మార్చుకోవాలని, డాక్టర్ అంబేద్కర్ మార్గంలో నడవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హెచ్ఎన్.దాస్, అమర్జిత్, అర్బన్ కుమార్, పాల్గొన్నారు.

భీమునిపట్నం : స్థానిక సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో అంబేద్కర్ చిత్రపటానికి విశాఖ కలెక్టర్ ఎంఎన్.హరేంధిరప్రసాద్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఆర్‌డిఒ సంగీత్ మాథుర్, తహశీల్దార్ పైలా రామారావు, సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కె.రామారావు, ఎఎస్‌డబ్ల్యుఒ బి.రమాదేవి పాల్గొన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయం ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి ఎంపిపి డివిఎస్ఎస్ఎన్.రాజు, ఎంపిడిఒ ఎన్.హనుమంత రావు పూల మాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక ఎస్‌విఎల్ఎన్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ చీడి విష్ణుమూర్తి, అధ్యాపకులు పాల్గొన్నారు.

డైట్ జంక్షన్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వైసిపి ఆధ్వర్యాన పూలమాల వేసి నివాళులర్పించారు. సూర్య ప్రకాష్, షణ్ముఖ రావు, నరసింగరావు పాల్గొన్నారు.

చిట్టివలస ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో దళిత నాయకులు పతివాడ రాంబాబు, డికెఎస్ఎస్, సామంతుల సత్తిరాజు పాల్గొన్నారు.

పద్మనాభం: మండలంలోని బి.ఆర్.తాళ్లవలసలో జనసేన భీమిలి ఇన్‌ఛార్జి పంచకర్ల సందీప్ కుమార్, కురిమిన రామస్వామి నాయుడు, కె.రమణ ఆధ్వర్యాన అయినాడ గ్రామ సచివాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి కాపు కార్పొరేషన్ డైరెక్టర్ కె.లీలావతి, సర్పంచ్ అరుంజ్యోతి, పాండ్రంగి గ్రామంలో రూపాకుల రవికుమార్, రామరాజు ఆధ్వర్యాన జయంతిని నిర్వహించారు. విలాస్‌ఖాన్‌పాలెంలో నూతనంగా ఏర్పాటుచేసిన విగ్రహాన్ని ఆవిష్కరించి జయంతి వేడుకలు నిర్వహించారు.

గాజువాక : గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రసాదుల శ్రీనివాస్, రతన్ కాంత్, చెరుకూరి నాగేశ్వరావు పాల్గొన్నారు.

బిహెచ్‌పివి హెచ్‌పివిపి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యాన అంబేద్కర్ పార్క్‌లో విగ్రహానికి ప్రొడక్షన్ ఎజిఎం నిరాకర్‌ముండా పూలమాల వేసి నివాళులర్పించారు.

గాజువాక ఆటోనగర్‌లో వాసవ ఆధ్వర్యాన అంబేద్కర్ జయంతి నిర్వహించారు. అసోసియేషన్ నేతలు ఎస్.పాండురంగప్రసాద్, రామ్‌ప్రసాద్, బాబు పాల్గొన్నారు.

గాజువాక న్యాయస్థానం బార్ అసోసియేషన్ ఆధ్వర్యాన అంబేద్కర్ జయంతి నిర్వహించారు. బి.యశోదరా వేద మణి, 13వ అదనపు జిల్లా జడ్జి జి.షణ్ముఖరావు, రతన్‌రాజు పాల్గొన్నారు. పెదగంట్యాడ గ్రంథాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి గ్రంథాలయాధికారి రమణ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, నరేష్, పురుషోత్తమం పాల్గొన్నారు.

మాధవధార : శ్రీదేవి విజ్ఞాన జ్యోతి పరిష్కార సంస్థ ఆధ్వర్యాన బిర్లా జంక్షన్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కె.కీర్తిపట్నాయక్, ఎం.శిల్ప, ఈశ్వరమ్మ, పాల్గొన్నారు

కంచరపాలెం ఎస్‌టి హాస్టలక్షలో బిఎన్ఆర్.ట్రస్ట్ ఆధ్వర్యాన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దామోదరరావు, జివి.కృష్ణారావు, బుజ్జి పాల్గొన్నారు.

51వ వార్డు పార్టీ కార్యాలయంలో కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ ఆదేశాల మేరకు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పైడి శ్రీను, బి.తిరుమలరావు, నూకరాజు పాల్గొన్నారు.

ఆరిలోవ : 11వ వార్డు పరిధి ఆరిలోవ అంబేద్కర్ కాలనీలోని విగ్రహానికి మేయర్ గొలగాని హరి వెంకటకుమారి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అల్లంపల్లి రాజబాబు పాల్గొన్నారు. ఇదే విగ్రహానికి సిపిఐ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు షేక్ రెహ్మాన్, అత్తిలి విమల, కె.లక్ష్మణరావు పాల్గొన్నారు.

10వ వార్డు పరిధి తోటగరువు, బొట్టా నర్సింగరావు నగర్‌లో టిడిపి ఆధ్వర్యాన అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్న సమారాధన నిర్వహించారు.

13వ వార్డు పరిధి ఆరిలోవ కాలనీ శివాజీనగర్‌లో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దద్దిమి కోటేశ్వర్రావు ఆధ్వర్యాన అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.

సీతమ్మధార : ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాలలో అంబేద్కర్ చిత్రపటానికి సూపరింటెండెంట్ డాక్టర్ వి.మీనాక్షి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ మాధవి, డాక్టర్ శ్రీ లక్ష్మి, డాక్టర్ మనోజ్ పాల్గొన్నారు.

విశాఖ జనసేన నగర కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యాన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎపిఇపిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో అంబేద్కర్ విగ్రహానికి సిఎమ్‌డి పృథ్వీతేజ్ పూలమాల వేసి నివాళులర్పించారు.

ఆనందపురం : కుసులవాడ ఎస్‌సి కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి సిఐ చింత వాసునాయుడు పూలమాల వేసి నివాళులర్పించారు. సర్పంచ్ మహంతి వెంకటలక్ష్మి, శివాజీ, సినగం దాము పాల్గొన్నారు

మండలంలోని మామిడిలోవ గ్రామంలో దళిత మహిళ డెంకాడ కృష్ణమ్మ ఆర్థిక సాయంతో ఏర్పాటుచేసిన నూతన అంబేద్కర్ విగ్రహాన్ని సర్పంచ్ బలిరెడ్డి మల్లికార్జునరావు, బలిరెడ్డి మహేష్ ప్రారంభించి నివాళులర్పించారు. పాస్టర్స్ ఫెలోషిప్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యాన కేక్ కట్ చేశారు. గొట్టిపల్లిలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ గంటా జగదీశ్వరరావు పాల్గొన్నారు.

క్షతగాత్రులకు రూ.లక్ష ఎక్స్‌గ్రేషియా

- రాష్ట్ర హోంశాఖ మంత్రి అనిత

ప్రజాశక్తి-అనకాపల్లి :కోటవురట్ల మండలం కైలాసపట్నం బాణాసంచా తయారీ కేంద్రంలో పేలుడు ఘటనలో క్షతగాత్రులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.లక్ష ఎక్స్‌గ్రేషియా ఇవ్వనున్నట్లు రాష్ట్రహోంశాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. సోమవారం స్థానిక గుండాల కూడలి ఎస్ఆర్. శంకరన్ సమావేశ మందిరంలో మీడియాతో ఆమె మాట్లాడుతూ ప్రమాదం జరిగిన వెంటనే ప్రభుత్వం స్పందించిందని, ప్రభుత్వ యంత్రాంగం అంతా అక్కడే ఉండి సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రమాదంలో మృతుల కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన రూ.15 లక్షల ఆర్థిక సహాయం వీలైనంత త్వరగా మతుల బాధిత కుటుంబ సభ్యులకు అందజేస్తామన్నారు. మృతుల దహన సంస్కార ఖర్చులను కూడా ప్రభుత్వమే భరిస్తుందన్నారు. క్షతగాత్రులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.లక్ష ఎక్స్ గ్రేషియాతోపాటు వైద్యఖర్చులన్నీ ప్రభుత్వం భరిస్తుందన్నారు కేంద్ర ప్రభుత్వం క్షతగాత్రులకు రూ.50 వేలు పరిహారం ప్రకటించిదన్నారు కైలాసపట్నం ఘటనపై విచారణ కొనసాగుతుందన్నారు. ప్రాథమిక విచారణలో మోతాదుకు మించి ముడిసరుకు ఉన్నట్లు అధికారులు నిర్ధారించారన్నారు. పూర్తి నివేదిక వచ్చిన తర్వాత చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో 40 వరకు బాణాసంచా తయారీ కేంద్రాలు ఉన్నాయని, వాటిలో 21 కేంద్రాలకు మాత్రమే లైసెన్స్ ఉన్నాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బాణాసంచా తయారీ కేంద్రాలపై అధ్యయనం చేస్తున్నామనీ, ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. బాణాసంచా తయారీ కేంద్రాల్లో భద్రతపై కమిటి వేసి విచారణ జరిపిస్తామన్నారు. ఎల్‌జి పాలిమర్స్ ప్రమాదంలో మృతులకు అప్పటి వైసిపి ప్రభుత్వం ప్రకటించిన రూ.కోటి పరిహారం నేటికీ ఇవ్వలేదన్న విషయం గుర్తించాలన్నారు. సమావేశంలో అనకాపల్లి శాసన సభ్యులు కొణతల రామకృష్ణ, రాష్ట్ర గవర, గహ నిర్మాణ కార్పొరేషన్ల చైర్మెన్లు బత్తుల తాతయ్య బాబు, మళ్ల సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి అనిత.

ఏరియా ఆసుపత్రిలో క్షతగాత్రుల అవస్థలు

- పేలుడు ప్రమాద బాధిత బంధువుల ఆవేదన


సాధారణ వార్డులో చికిత్స పొందుతున్న బాధితుడు

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్:కోటఉరట్ల మండలం కైలాసపట్నం వద్ద జరిగిన పేలుడు ప్రమాద ఘటనలో గాయపడ్డ వారిని నర్సీపట్నం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. ఇందులో ఎస్ శ్రీను, గొంతిన వేణు, సూరిబాబు స్వల్ప గాయాలతో బయటపడటంతో వారికి నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలోని వైద్యం అందిస్తున్నారు. ఆసుపత్రిలో బర్నింగ్ వార్డులు ఏసీ తదితర సదుపాయాలు లేకపోవడంతో వీరిని సోమవారం సాధారణ వార్డుకు తరలించారు. దీంతో బాధితులు అవస్థలు పడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు. అసలే వేసవికాలం ఎండ తీవ్రతతో వేడిమికి కొంత ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. ప్రమాద ఘటనలో షాక్ గురైన వీరికి మొదట ప్రాంతీయ ఆసుపత్రి ఐసోలేషన్ గదిలో వైద్యం అందించడం జరిగిందని సోమవారం సాధారణ వార్డుకు తరలించడం జరిగిందని ఆసుపత్రి సిబ్బంది తెలియజేశారు. అగ్ని ప్రమాదం జరిగినప్పుడు శరీరం బయట స్వల్ప గాయాలు అయినప్పటికీ అంతర్గతంగా శరీరం వేడిమికి గురై ఇబ్బంది పడుతున్నారని, వీరిని సాధారణ వార్డుకు తరలించడం కంటే బర్నింగ్ వార్డ్ లేదా ఏసి ఉన్నటువంటి వార్డులకు తరలించడం మంచిదని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. బాణాసంచా తయారీ కేంద్రంలో గాయపడిన వారిని సాధారణ వార్డులో చికిత్స అందించడం మంచిది కాదని పలువురు తెలిపారు.ఇన్సులేషన్ కేర్ యూనిట్లో మొదట చికిత్స అందించారని అలాంటివారిని సాధారణ వార్డులకు తరలించినట్లయితే గాయాలతో పాటు శరీరంలో ఇన్ఫెక్షన్ పెరిగి తీవ్రత ఎక్కువ అయ్యే అవకాశం ఉందని బాధితుల బంధువులు తెలిపారు.



దీనిపై ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ సుధాశారదను వివరణ కోరగా..... బాధితులకు మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. ప్రాంతీయ ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో బర్నింగ్ లేదా ఐసోలేషన్ వార్డులు లేవన్నారు. స్వల్ప గాయాలు కావడంతో సాధారణ వార్డులకు తరలించామన్నారు. ఇతరత్రా ఇన్ఫెక్షన్ సోకే అవకాశాలు ఏమీ లేవన్నారు.

కొత్తకోటలో విషాద ఛాయలు

- రోడ్డు ప్రమాదంలో వలస కూలీ మృతి

ప్రజాశక్తి- కొత్తకోట:కాకినాడ జిల్లా ఉప్పాడ పోలీస్ స్టేషన్ పరిధిలో మూలపేట సమీపంలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో రావికమతం మండలం కొత్తకోట గ్రామానికి చెందిన యువకుడు ఎద్దు దుర్గాప్రసాద్ (24) దుర్మరణం చెందగా మరో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలు తగిలాయి. మృతిని బంధువులు తెలిపిన వివరాలు మేరకు కొత్త కోట గ్రామానికి చెందిన ఎద్దు దుర్గా ప్రసాద్, గుడాల నవదీప్, కనికెళ్ళి దేవరాజ్ ముగ్గురు కలిసి కాకినాడ జిల్లా ఉప్పాడ సమీపంలో మూలపేట చేపల ఫ్యాక్టరీల్లో వలస కూలీలుగా వెళ్లారు. ఆదివారం రాత్రి ఫ్యాక్టరీ కి సంబంధించిన భోజన క్యాంటీన్లో భోజనం చేసి సుమారు 8.30- 9.00 గంటల మధ్య బైక్ పై రూమ్ కు తిరిగి వెళ్తుండగా ఎదురుగా వస్తున్న లైట్లు లేని బైక్ బలంగా ఢీ కొనడంతో రోడ్డు పై బోల్తా పడ్డారని తెలిపారు. దుర్గా ప్రసాద్ రోడ్డు పై పడి పోవడంతో తలకు బలమైన గాయం తగలడం తో కొద్ది సేపులో మృతి చెందాడని వారు చేప్పారు. మరో ఇద్దరు యువ కులకు గాయాలు తగలడం తో ముందుగా పిఠాపురం ప్రభుత్వం ఆసుపత్రి కి, మెరుగైన వైద్య కోసం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారని తెలిపారు.మృత దేహానికి పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టు మార్టం నిర్వహించారు.

కాలువలో పూడిక తొలగింపు

ప్రజాశక్తి -రావికమతం:మండల కేంద్రంలో చెరుకు కాటా నుంచి శ్మశాన వాటిక వద్ద ఉన్న చెరువు వరకు రావికమతం ఎంపీటీసీ వేపాడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కాలువలో పూడుకుపోయిన చెత్తాచెదారం జెసిబి సహాయంతో తొలగించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ, కాలువలో మట్టి పూడిక పోవడంతో నీరు నిలిచి పోతుందన్నారు.

సీతారాముల విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:మున్సిపాలిటి పరిధిలోని అప్పన్నదొరపాలెంలో ఏర్పాటు చేసిన సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఆయన సతీమణి చింతకాయల పద్మావతి హాజరై పూజలు చేశారు.వేద పండితులు స్పీకర్ దంపతులకు ఆశీర్వచనాలు అందించారు.

రోడ్లు, డ్రెయినేజీలకు శంకుస్థాపన

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా సోమవారం 25వ వార్డులో సీ రోడ్లు, డ్రైన్లు నిర్మాణానికి టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, కౌన్సిలర్ పద్మావతి, 25వ వార్డు కౌన్సిలర్ చింతకాయల రాజేష్ లు శంకుస్థాపన చేశారు. అనంతరం చింతకాయల విజయ్ మాట్లాడుతూ, వార్డులో ఎటువంటి సమస్యలు లేకుండా కౌన్సిలర్లు రాజేష్, పద్మావతి సమన్వయంతో ప్రణాళికలు రూపొందించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, ఇతర వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.


శంకుస్థాపన చేస్తున్న విజయ్

ఎక్సైజ్ సిఐ ఉపేంద్ర బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి- మాడుగుల:మాడుగుల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిఐగా ఎల్.ఉపేంద్ర సోమవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. పార్వతీ పురం, గోపాలపట్నం ప్రాంతాలలో పనిచేసి మాడుగుల సిఐగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ, నాటు సారా తయారీ, అమ్మకాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు.




బాధితులను పరామర్శిస్తున్న సిపిఎం నేతలు

బాధితులకు సిపిఎం నేతల పరామర్శ

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:కోటవురట్ల మండలం కైలాసపట్నం పేలుడు పదార్థాల తయారీ కేంద్రంలో జరిగిన అగ్ని ప్రమాదంలో గాయపడ్డ క్షతగ్రాతులకు తక్షణమే రూ.5లక్షల పరిహారం ఇవ్వాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. నర్సీపట్నం ఏరియా అసుపత్రిలో వైద్యం పొందుతున్న బాధితులను సిపిఎం నేతలు పరామర్శించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు మాట్లాడుతూ, ఏరియా అసుపత్రిలో వైద్యం పొందుతున్న కైలాసపట్నంకు చెందిన గుంపున వేణు, సూరిబాబు, సంగరాచి శ్రీనివాస్‌లతో మాట్లాడగా, తీవ్రంగా గాయాల య్యాయన్నారు. వీరిని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. శారీరకమైన వైకల్యంను గుర్తించి వికలాంగుల పింఛన్ మంజూరు చేయాలన్నారు. బాణాసంచా కేంద్రాల్లో భద్రతా ప్రమాణాలు పాటించేలా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎల్.గౌరి, కేవి.సూర్యప్రభ, డిశివ, కె.రామకృష్ణ పాల్గొన్నారు.

ధర్మశ్రీ వ్యాఖ్యలపై టిడిపి నేతల ఆగ్రహం

ప్రజాశక్తి -కోటవురట్ల:ఆదివారం జరిగిన బాణాసంచా పేలుళ్ల పట్ల ప్రభుత్వంపై ధర్మశ్రీ చేసిన వ్యాఖ్యల పట్ల మండల టిడిపి జిల్లా నాయకులు లాలం కాశీనాయుడు, మండల అధ్యక్షుడు జానకి శ్రీను తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు, ప్రభుత్వంపై అనాలోచిత అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని హితవు పలికారు, హెూం మంత్రి అనిత ఘటన జరిగిన గంటలోనే ఘటన స్థలానికి చేరుకొని జిల్లా యంత్రాంగాన్ని కదిలించి బాధితులకు మెరుగైన వైద్యం అందే విధంగా చర్యలు చేపట్టడంతో పాటు పరిసర ప్రాంతాల్లో తీసుకోవాల్సిన చర్యల పట్ల అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని వారు విలేకర్లకు తెలిపారు. 15 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించడంతోపాటు క్షతగాత్రులకు మెరుగైన వైద్యానికి చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఇంత వేగంగా స్పందించిన ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ తక్షణమే ఆర్థిక సాయం అందజేయాలని కోరడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కార్యదర్శి లింగన్న నాయుడు, ఎంపీటీసీ సభ్యులు సూర్యరావు, రాజుపేట సర్పంచ్ వెంకటరమణ, బాబ్జి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న టిడిపి నేతలు